



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 1 సంచిక : 144 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ ఆదివారం 5 ఏప్రిల్ 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 144 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD SUN 5 APRIL 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం...

### బెంగాల్‌లో పోలీసు అధికారుల సస్పెన్షన్

- నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసిన ఈసీ
- రెండు రోజుల క్రితం అమిత్ షా రోడ్ షోలో ఉద్రిక్తత
- బీజేపీ ఫిర్యాదు నేపథ్యంలో చర్యలు తీసుకున్న ఈసీ

మిగతా 2లో

## తప్పు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా

### సీఐడీ విచారణ తర్వాత కౌశిక్ రెడ్డి సవాల్



- హుజూరాబాద్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా జరిగిన గొడవ కేసు
- తన భార్యతో కలిసి సీఐడీ విచారణకు హాజరైన కౌశిక్ రెడ్డి
- కేసుల పేరుతో భయపెట్టాలని చూస్తే భయపడేది లేదన్న కౌశిక్

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఆయన భార్య శాలినిరెడ్డిలను సీఐడీ అధికారులు విచారించారు.

మిగతా 2లో



# ఆలయాల పరిసరాల్లో నో పాలిటిక్స్..

## తిరుమల తరహాలో రూల్స్: సీఎం రేవంత్

- బాసర ఆలయ అభివృద్ధి అద్భుతంగా ఉండాలన్న ముఖ్యమంత్రి
- భవిష్యత్తు అవసరాలు, రద్దీ దృష్ట్యా విశాలమైన రోడ్లు ఉండాలన్న సీఎం
- ఆలయ పరిసరాల్లో విద్యుత్ వాహనాలు ఉపయోగించాలని సూచన

హైదరాబాద్ పెన్ పవర్: రాష్ట్రంలో ప్రముఖ ఆల యాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సీఎం సూచించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి పనులపై శనివారం (ఏప్రిల్ 4) సీఎం రేవంత్ సమీక్ష నిర్వహించారు. తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధిచిన మాస్టర్ ప్లాన్?ను అధికారులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి రేకి వివరించారు.

ఆలయ అభివృద్ధి పనులకు రూ. 225 కోట్ల వ్యయమవుతుందని అధికారులు తెలియజేశారు. మాస్టర్‌ప్లాన్‌ను పరిశీలించిన సీఎం పలు మార్పులు సూచించారు. సంప్రదాయాలు, శాస్త్రాలను పరిగణనలోకి తీసుకొని భక్తుల విశ్వాసాలకు పెద్దపీట వేస్తూ బాసర ఆలయ అభివృద్ధి పనులు చేపట్టాలని సీఎం సూచించారు. భవిష్యత్ అవసరాలు, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని విశాలమైన రోడ్లు నిర్మించాలని సీఎం ఆదేశించారు. ఆలయ ప్రాంగణం భవిష్యత్‌లో భారీ వృక్షాలతో అలరారేలా అవసరమైన మొక్కలు నాటాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

మిగతా 2లో



## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

- కేరళలో ఎన్నికల ప్రచారం
- ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడిన ప్రధాని మోదీ
- సినిమాలపై కూడా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపణ
- 'ది కేరళ స్టోరీ', 'కశ్మీర్ ఫైల్స్', 'ధురందర్' చిత్రాల ప్రస్తావన
- సీఏఏ, యూసీసీలపై కూడా అబద్ధాలు వ్యాప్తి చేశారని విమర్శ

మిగతా 2లో

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ గౌరవార్థం విందు.. హాజరైన సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ పెన్ పవర్:భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాని న్యాయ మూర్తి జస్టిస్ సూర్యకాంత్ హైదరాబాద్ పర్యటన సందర్భంగా తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఘనంగా స్వాగతం పలికింది. శంషాబాద్‌లోని హోటల్ నోవాటెల్‌లో శనివారం(ఏప్రిల్ 4) రాత్రి ప్రభుత్వం తరపున

మిగతా 2లో

## ఐదు రాష్ట్రాల ఎన్నికల ఖర్చు కోసం ఇక్కడి నుంచి రేవంత్ రెడ్డి నిధులు తరలిస్తున్నారు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ. 600 కోట్లు మాత్రమే విడుదల చేశారన్న ఈటల
- ఇది పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటమే అని వ్యాఖ్య
- చట్టసభల్లో వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపాటు



మిగతా 2లో

# గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి

## భగ్గుమన్న బీఆర్ఎస్



హైదరాబాద్ పెన్ పవర్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై శనివారం కాంగ్రెస్ శ్రేణులు దాడికి పాల్పడటం సంచలం రేపింది. కార్యాలయంలోకి చొచ్చుకెళ్లిన కార్యకర్తులు ఫర్నిఛర్ ధ్వంసం చేసి..అద్దాలు ధ్వసం చేశారు. ఈ ఘటన పట్ల బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ...పలుచోట్ల నిరసనలకు దిగారు. కాంగ్రెస్ విధ్వంస రాజకీయాలకు ఈ దాడి నిదర్శనమంటూ మండిపడ్డారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. దాడిని నిరసిస్తూ సోమవారం గజ్వేల్ పట్టణ బంద్ కు

మిగతా 2లో



## క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం..

### స్పందించిన కేటీఆర్


- కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్న కేటీఆర్
- అణిచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో చోటు లేదని నిరూపించిందని వ్యాఖ్య
- రేవంత్ రెడ్డి సర్కారుకు బుద్ధి చెబుదామని పిలుపు

మిగతా 2లో

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది

### ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం

- హర్మూజ్ జలసంధిని మూసివేయవద్దని ఇరాన్‌కు ట్రంప్ తీవ్ర హెచ్చరిక
- 48 గంటల్లో నరకం చూపిస్తామని, 20 రెట్ల బలంతో దాడి చేస్తామని స్పష్టీకరణ
- ప్రపంచ చమురు సరఫరాపై ప్రభావంతో పెరుగుతున్న గ్యాస్ ధరలు
- అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం నేపథ్యంలో తాజా పరిణామాలు




పెన్ పవర్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇరాన్‌కు అత్యంత తీవ్రమైన హెచ్చరిక జారీ చేశారు. హర్మూజ్ జలసంధిని మూసివేసే ప్రయత్నం చేస్తే కేవలం 48 గంటల్లో ప్రళయం తప్పదని, నరకం చూపిస్తామని అల్టిమేటం ఇచ్చారు. ఈ మేరకు ఆయన తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు.ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హర్మూజ్ జలసంధి ద్వారా సరఫరాను అడ్డుకుంటే, అమెరికా 20 రెట్లు ఎక్కువ బలంతో ప్రతిదాడి చేస్తుందని ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న తరుణంలో ఈ హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇప్పటికే ఇరాన్ చర్యల

మిగతా 2లో

## ఇరాన్‌పై ఆగని దాడులు..

### శాశ్వత పరిష్కారం కావాలన్న అబ్బాస్ అరాఘ్చీ

- యుద్ధానికి శాశ్వత ముగింపు కావాలన్న ఇరాన్ విదేశాంగ మంత్రి
- చర్చలకు నిరాకరించినట్టు వస్తున్న వార్తలను ఖండన
- టెహ్రాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై ఇజ్రాయెల్ దాడులు
- ఇరాన్ పెట్రోకెమికల్ కంపెనీలపై దాడిలో పలువురికి గాయాలు
- రెండు అమెరికా యుద్ధ విమానాలను కూల్చివేసినట్లు వెల్లడి

పెన్ పవర్ డెస్క్:అమెరికాతో చర్చలకు ఇరాన్ నిరాకరించిందంటూ వస్తున్న వార్తలను ఆ దేశం ఖండించింది. చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని, అయితే తమపై బలవంతంగా రుద్దిన ఈ యుద్ధానికి శాశ్వత ముగింపు పలకడమే తమ ప్రధాన

మిగతా 2లో



## ఎడిటర్ వ్యూ

# రాహుల్ గౌరవంగా తప్పుకోవడమే మంచిదా!?

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష సభ్యుడు రాహుల్‌గాంధీ.. గౌరవంగా పార్టీ పదవుల నుంచి తప్పుకోవడమే మంచిదా? ఆయన మౌనంగా ఉండడమే బెటరా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. దాదాపు మూడు ఎన్నికలుగా పార్టీని గెలిపించుకోలేక పోతున్న వైనంతోపాటు.. ఆయన వ్యవహరిస్తున్న తీరు కూడా.. పార్టీలో చర్చనీయాంశంగా మారుతున్నాయి. ముఖ్యంగా కేంద్రంలోని బీజేపీని టార్గెట్ చేసే విషయంలోనూ ఆయన వెనుకబడుతున్నారు. ఈ పరిణామాలు.. పార్టీలో తీవ్ర అసంతృప్తికి, వ్యతిరేక ధోరణికి కూడా దారితీస్తున్నాయి. రాహుల్‌పై గత కొన్నాళ్లుగా సీనియర్లు అసంతృప్తితోనే ఉన్నారు. పార్టీ కాదన్నా.. ఔనన్నా ఇది నిజం. ప్రస్తుత ఐదు రాష్ట్రా ల అసెంబ్లీ ఎన్నికల వేళ.. ఈఅసంతృప్తి పరోక్షంగా పార్టీని దెబ్బతీసేలా వ్యవహరించేలా చేస్తోంది. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో కనీస పరువు నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ అల్లాడుతోంది. ఈ క్రమంలో నాయకులు కూడా ఐక్యంగా ఉండాలి.కానీ, దీనికి భిన్నమైన వైఖరితో సీనియర్లు వ్యవహరిస్తున్నారు. ఎన్నికల వేళ పనిగట్టుకుని పొరుగు పార్టీ బీజేపీని భుజాన మోస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీని పరోక్షంగా ఆకాశానికి ఎత్తేస్తున్నారు. పశ్చిమాసి యాలో నెలకొన్న యుద్ధం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సరిగా వ్యవహరించడం లేదని.. ముఖ్యంగా అమెరికా కనుసన్నల్లో మోడీ పాలన సాగిస్తున్నారని.. రాహుల్‌గాంధీ పార్లమెంటులోనూ బయట కూడా విమర్శలు గుప్పిస్తున్నారు.అయితే.. దీనికి భిన్నంగా పార్టీ సీనియర్లు పలువురు... మోడీని మెచ్చుకుంటున్నారు. మోడీ చాలా స్థితః ప్రజ్ఞతతో వ్యవహరిస్తున్నారని.. అందుకే ప్రపంచ వ్యాప్తంగా యుద్ధ మేఘాలు కమ్ముకున్నా.. భారత్‌లో మాత్రం దానికి భిన్నంగా చమురు, గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బందులు లేవని.. బీజేపీ నాయకుల కంటే కూడా.. ఎక్కువగా కాంగ్రెస్ సీనియర్లు ఎక్స్ వేదికగా మోడీని కొనియాడేస్తున్నారు. ఈ ప్రభావం ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలపై పడే అవకాశం కనిపిస్తోంది.

**రాహుల్‌పైనే రచ్చ!**

అయితే.. ఈ కారణాల నేపథ్యంలో రాహుల్ ఎందుకు మౌనంగా ఉండాలన్నది ప్రశ్న. ఎందుకంటే.. సీని యర్లకు, రాహుల్ గాంధీకి మధ్య భారీ గ్యాప్ పెరుగుతోంది. ఇది ఎన్నికల వేళ మరింత ఎక్కువగా ఉంటోం ది. కేవలం రాహుల్‌పై ఉన్న అక్కసుతోనే.. సీనియర్లు యూటర్న్ తీసుకుంటున్నారన్నది వాస్తవం. అందుకే మరికొందరు నాయకులు రాహుల్ గౌరవంగా తప్పుకోకపోతే.. పార్టీ మరింతగా నష్టపోతుందని వ్యాఖ్యానిస్తున్నారు.

# తప్పు నిరూపిస్తే రాజకీయాలు వదిలేస్తా

- మొదటి పేజి తరువాయి

హైదరాబా ద్‌లోని సీఐడీ కార్యాలయంలో దాదాపు నాలుగు గంటల పాటు ఈ విచారణ కొనసాగింది. విచారణ ప్రక్రియ మొత్తాన్ని అధికారులు వీడియో రికార్డింగ్ చేశారు. జనవరి 29న హుజూరాబాద్‌లో సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా జరిగిన గొడవ, పోలీసుల విధులకు ఆటంకం కలిగించడం, మతవిద్వేష వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలపై ఈ విచారణ జరిగింది.సీఐడీ విచారణ ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ పాడి కౌశిక్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "నేను ఏదైనా తప్పు చేసినట్లు నిరూపిస్తే రాజకీయాల నుంచే తప్పుకుంటాను. కేసుల పేరుతో భయపెట్టాలని చూస్తే లొంగిపోయే ప్రసక్తే లేదు" అని ఆయన స్పష్టం చేశారు.ఈ కేసును ప్రభుత్వం సీఐడీకి అప్పగించడాన్ని ఆయన తప్పుబట్టారు. రాబోయే రోజుల్లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని... ఇప్పుడు పెట్టిన కేసులన్నీ అప్పుడు తిరగబడతాయని అధికారులను, ప్రభుత్వాన్ని ఉద్దేశించి హెచ్చరించారు. రాజకీయ కక్షతోనే తన భార్యకు కూడా నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ గౌరవార్థం విందు.. హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

- మొదటి పేజి తరువాయి

అధికారిక విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరై, జస్టిస్ సూర్యకాంత్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున తగిన గౌరవ మర్యాదలను కల్పించడంలో సీఎం స్వయంగా పర్యవేక్షించారు. ఈ విందు కార్యక్రమంలో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, పలువురు హైకోర్టు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ ,ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. న్యాయ వ్యవస్థ ,కార్యనిర్వాహక వ్యవస్థల మధ్య పరస్పర గౌరవాన్ని చాటిచెప్పేలా ఈ భేటీ సాగింది.

# ఆలయాల పరిసరాల్లో నో పాలిటిక్స్..

- మొదటి పేజి తరువాయి

ఆలయం సమీపంలో హెల్త్ సెంటర్ నిర్మించాలని.. పుష్కరాలు, ఇతర ఉత్సవాల రోజుల్లో అక్కడ తగిన సంఖ్యలో వైద్యులు, వైద్య సిబ్బంది ఉండి భక్తులకు సేవలు అందించేందుకు అనువుగా దానిని నిర్మించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఎంతటి ప్రముఖుల వాహనాలైనా ఆలయ ప్రాంగణానికి బయటే నిలిచిపోవాలని.. ఆలయ ప్రాంగణంలోకి కేవలం ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) ద్వారానే చేరుకునేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని సీఎం సూచించారు. వాహనాల పార్కింగ్ ప్రదేశంలో సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేయాలన్నారు. అభివృద్ధి పనుల సమయంలో ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం కలగకుండా జాగ్రత్త పడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడితే ఏమాత్రం సహించేది లేదని సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# గజ్వేల్‌లో కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి

- మొదటి పేజి తరువాయి

బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్ చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి పిలుపునిచ్చారు.

**దాడిపై హరీశ్ రావు ఆగ్రహం**

ప్రతిపక్ష బీఆర్ఎస్ నేత, మాజీ ముఖ్యమంత్రి, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసన సభ పక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు తెలిపారు. ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని, ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోందని మండిపడ్డారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాలపైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియా పై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు అన్నారు.

**ఓ వైపు హేట్ స్పీచ్ బిల్లు..ఇంకోవైపు దాడులు**

శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు? అని హరీశ్ రావు ప్రశ్నించారు. ఒకవైపు "హేట్ స్పీచ్ బిల్" పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ... మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? అని దుయ్యబట్టారు. ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ... గూండా రాజ్యం అమలు చేస్తారా? అని, సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ... పాలనను గాలికి వదిలేసారా? అని నిలదీశారు. ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే... ఇక్కడ పాలనను ఎవరు చూస్తారు? అని ప్రశ్నించారు.

**ఇదేనా మీ ఏడో గ్యారంటీ..?**

బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? అని హరీశ్ రావు మండిపడ్డారు. ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారని విమర్శించారు. మీ అణచివేతలకు, మీ నిర్బంధాలకు, మీ దాడులకు బీఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు అని, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటామని, ప్రజల తరపున పోరాటం చేస్తూనే ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని రాష్ట్ర డీజీపీని డిమాండ్ చేశారు. ఇలాంటి దాడులు ఆపకపోతే... ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజలే వీధుల్లోకి రావాల్సిన పరిస్థితి వస్తుందని, తస్మాత్ జాగ్రత్త అని హరీశ్ రావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**దాడి అప్రజాస్వామికం : నిరంజన్ రెడ్డి**

కేసీఆర్ క్యాంపు కార్యాలయం ప్రభుత్వ ఆస్తి, దానిని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమేనని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం మీద ఇలాంటి అప్రజాస్వామిక దాడులకు పాల్పడితే ఇక సామాన్యులకు రక్షణ ఎక్కడ ఉందని ప్రశ్నించారు. దాడికి పాల్పడిన దుండగులను గుర్తించి, కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనలో పోలీసులు అలసత్వం వహించడం గర్హనీయమని పేర్కొన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక ప్రజల దృష్టి మరల్చేందుకు కాంగ్రెస్ ఇలాంటి చర్యలను ప్రోత్సహిస్తోందని విమర్శించారు.

**కాంగ్రెస్ దాడి శోచనీయం**

గజ్వేల్ లో కేసీఆర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మీద కాంగ్రెస్ దాడి శోచనీయం అని తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ తెలిపారు. కేసీఆర్ కార్యాలయం విధ్వంసం అరాచక పాలనకు అద్దం పడుతుందన్నారు. కాంగ్రెస్ కెక్కిన అధికార దురహంకారానికి ఈ దాడి నిదర్శమని, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ధ్వంసం చేయడం అంటే ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయడమే. ప్రభుత్వ ఆస్తులకు రక్షణ లేకపోతే సామాన్యులకు రక్షణ ఎక్కడ? అని ప్రశ్నించారు. అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం చేతగాక రేవంత్ రెడ్డి ప్రభుత్వం దౌర్జన్యకాండకు పాల్పడుతుందని విమర్శించారు. దాడులకు బాధ్యులైన వారిపట్ల కఠినంగా వ్యవహరించకపోతే అరాచకం, దౌర్జన్యాలను ప్రోత్సాహించినట్లు గుర్తించాల్సి వస్తుందన్నారు.

**క్యాంపు కార్యాలయంపై దాడిని ఖండించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలోని మాజీ సీఎం, ప్రతిపక్ష నాయకులు,స్థానిక శాసనసభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు క్యాంప్ ఆఫీసుపై కాంగ్రెస్ గూండాలు దాడికి పాల్పడడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అంటే ప్రభుత్వానికి చెందిన ఆస్తి అని,దానిపై దాడికి దిగి ధ్వంసం చేసి భీభత్సం సృష్టించడమంటే ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించడమేనన్నారు. వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమై ప్రజల దృష్టి మరల్చేందుకు అధికార పార్టీ నాయకులు ఇలాంటి దుందుడుకు చర్యలను ప్రోత్సహిస్తున్నారని ఎంపీ రవిచంద్ర వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంపై వందల మంది చూస్తుండగా పట్టపగలు ఇలాంటి చర్యలకు పాల్పడితే ఇక సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు. దాడికి పాల్పడిన కాంగ్రెస్ దుండగులను వెంటనే గుర్తించి,అరెస్టు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డీజీపీ శివధర్ రెడ్డిని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు.

## క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలు బీఆర్ఎస్ కైవసం..

క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ పీఠాలు బీఆర్ఎస్ కైవసం చేసుకోవడం ప్రజాస్వామ్య జయకేతనమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. అధికారాన్ని అడ్డు పెట్టుకుని కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందని అన్నారు. ఇది హర్షణీయమని పేర్కొన్నారు. అణిచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో చోటులేదని ఈ తీర్పు స్పష్టం చేసిందని తెలిపారు.విజయం సాధించిన ఆయా మున్సిపాలిటీల చైర్మన్లు, వైస్ చైర్మన్లకు కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ గెలుపు కోసం కృషి చేసిన బాల్క సుమన్, మంచిరెడ్డి కిషన్ రెడ్డి తదితరులకు ఆయన అభినందనలు తెలియజేశారు."అడ్డదారుల్లో ఈ స్థానాలను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎన్ని రకాల ప్రలోభాలు పెట్టినా, రకరకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా వేటికి లొంగకుండా మొక్కవోని దీక్షతో ఒక్క తాటిపై నిలిచిన కౌన్సిలర్లకు ప్రత్యేకంగా సెల్యూట్ చేస్తున్నా. క్యాతనపల్లి మున్సిపాలిటీని కైవసం చేసుకునేందుకు మిత్రపక్షమైన సీపీఐ కామ్రేడ్లు అడుగడుగునా కనబరిచిన పోరాట పటిమ ఎంతో స్ఫూర్తిదాయకం" అన్నారు.

అణచివేతకు, బెదిరింపులకు, అవినీతి అక్రమాలకు, అప్రజాస్వామిక చర్యలకు తెలంగాణలో తావులేదని ఈ తీర్పు తేల్చి చెప్పిందని పేర్కొన్నారు. రెండున్నరేళ్లలోనే పీకల్లోతు ప్రజావ్యతిరేకతను మూటగట్టుకున్న కాంగ్రెస్‌కు ప్రజాక్షేత్రంలో కౌంట్ డౌన్ మొదలైందని ఈ ఫలితాలు నలుదిశలా చాటి చెప్పాయని అన్నారు.అటు పంచాయతీ, ఇటు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ముచ్చెమటలు పట్టించిన గులాబీ జెండా సైనికులను పార్టీ ఎప్పటికీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ విజయాలు అందించిన స్ఫూర్తిని కొనసాగిద్దామని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను అడుగడుగున ధ్వంసం చేస్తున్న రేవంత్ సర్కారుకు బుద్ధి చెబుదామని పిలుపునిచ్చారు.

## అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం...

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పర్యటనలో భద్రతా వైఫల్యం, ఘర్షణ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం నలుగురు పోలీసు అధికారులను సస్పెండ్ చేసింది. రెండు రోజుల క్రితం అమిత్ షా పశ్చిమ బెంగాల్‌లోని భవానీపూర్‌లో పర్యటించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సువేందు అధికారి నామినేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.దీనితో బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఇందుకు సంబంధించి నివేదిక ఇవ్వాలని బెంగాల్ ప్రధాన కార్యదర్శిని కోరింది. ఆయన నివేదిక సమర్పించడంతో దాని ఆధారంగా ఈసీ చర్యలు తీసుకుంది. అమిత్ షా పర్యటనలో అనేక భద్రతా వైఫల్యాలు ఉన్నట్లు గుర్తించింది. దీనికి బాధ్యులను చేస్తూ సిద్ధార్థ్ దత్తా అనే డీసీపీ సహా మరో ముగ్గురిని సస్పెండ్ చేస్తూ ఈసీ నిర్ణయం తీసుకున్నది. అధికారులు శాంతిభద్రతలను కాపాడటంలో విఫలమయ్యారని పేర్కొంది.కాగా, భవానీపూర్ నియోజకవర్గం నుంచి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పోటీ చేస్తున్నారు. ఆమెపై రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు సువేందు అధికారి బరిలోకి దిగారు. దీనితో ఈ నియోజకవర్గం కీలకంగా మారింది. ఇక్కడ మమతా బెనర్జీని ఓడించాలని బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోంది.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల ఖర్చు కోసం ఇక్కడి నుంచి రేవంత్ రెడ్డి నిధులు తరలిస్తున్నారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి అంశాలపై ఆయన పలు ప్రశ్నలు సంధించారు. తెలంగాణ ప్రజల సంపదను రేవంత్ రెడ్డి కొల్లగొడుతున్నారని, ఐదు రాష్ట్రాల ఎన్నికల ఖర్చు కోసం ఇక్కడి నిధులను తరలిస్తున్నారని ఈటల సంచలన ఆరోపణలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2023 నుంచి ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు ఇవ్వలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రెండున్నర ఏళ్లలో కేవలం రూ. 600 కోట్లు మాత్రమే విడుదల చేసిందని మండిపడ్డారు. ఇది పేద విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని ధ్వజమెత్తారు.

ఎన్నికల వేళ 6 గ్యారెంటీలు, 66 హామీలతో ప్రజలను మోసం చేశారని,

చట్టసభల్లో ప్రజా సమస్యల కంటే వ్యక్తిగత దూషణలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను ప్రైవేట్ వ్యక్తులతో చేతులు కలిపి సీఎం అమ్ముకుంటున్నారని ఆరోపించారు.

## ఆ సినిమాలపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర విపక్ష పార్టీలు 'ధురందర్', 'ది కేరళ స్టోరీ', 'ది కశ్మీర్ ఫైల్స్' వంటి సినిమాలతో పాటు పలు అంశాలపై ఉద్దేశపూర్వకంగా అబద్ధపు ప్రచారాలు చేస్తున్నాయని ఆయన బహిరంగంగా ఆరోపించారు. కేరళ ఎన్నికల ప్రచారంలో భాగంగా, ఒక బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. "కాంగ్రెస్, యూడీఎఫ్, ఎల్‌డీఎఫ్ పార్టీలు ప్రతి విషయంలోనూ అబద్ధాలు చెబుతాయి. అది వారి నైజంగా మారింది. దేశాన్ని తప్పుదోవ పట్టించడమే వారి స్వభావం" అని అన్నారు. సినిమాల విషయంలోనూ ప్రతిపక్షాలు ఇదే తీరును ప్రదర్శిస్తున్నాయని ఆయన విమర్శించారు. "అబద్ధాలు చెప్పడంలో వారు నిపుణులు. 'ది కేరళ స్టోరీ' వచ్చినప్పుడు అదంతా అబద్ధం అన్నారు. 'ది కశ్మీర్ ఫైల్స్' వచ్చినప్పుడు కూడా అదే మాట అన్నారు. ఇప్పుడు 'ధురందర్' సినిమా విషయంలోనూ అబద్ధమని ప్రచారం చేస్తున్నారు" అని ప్రధాని పేర్కొన్నారు.

గతంలో సీఏఏ చట్టం తెచ్చినప్పుడు కూడా దేశవ్యాప్తంగా ఎన్నో అబద్ధాలు ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు ఆ చట్టం అమల్లోకి వచ్చినా దేశానికి ఎలాంటి నష్టం జరగలేదని మోదీ గుర్తుచేశారు. "యూసీసీ, ఎఫ్‌సీఆర్ఏ వంటి అంశాల్లోనూ వారు అవే అబద్ధాలను ప్రచారం చేస్తున్నారు. గోవాలో దశాబ్దాలుగా యూసీసీ అమల్లో ఉంది. అబద్ధాలు వ్యాప్తి చేయడమే వారి వ్యాపారం" అని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన 'ధురందర్', వివేక్ అగ్నిహోత్రి రూపొందించిన 'ది కశ్మీర్ ఫైల్స్', సుదీప్తో సేన్ డైరెక్ట్ చేసిన 'ది కేరళ స్టోరీ' చిత్రాలు వాటి కథావస్తువుల కారణంగా రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశమైన విషయం తెలిసిందే. జాతీయ భద్రత, కశ్మీరీ పండిట్ల వలస, కేరళ యువతుల ఉగ్రవాద రిక్రూట్‌మెంట్ వంటి అంశాలపై ఈ సినిమాలు తెరకెక్కాయి.

## ప్రళయం విరుచుకుపడడానికి 48 గంటలే మిగిలి ఉంది

- మొదటి పేజి తరువాయి

వల్ల హర్మూజ్ జలసంధిలో చమురు రవాణాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. దీంతో ప్రపంచవ్యాప్తంగా గ్యాస్ ధరలు పెరిగాయి."ఇక ఆలస్యం కాకముందే ఓ ఒప్పందానికి రండి" అంటూ ట్రంప్ ఇరాన్‌కు సూచించారు. యుద్ధం నాలుగో వారానికి చేరిన నేపథ్యంలో, అవసరమైతే ఇరాన్‌లోని పవర్ ప్లాంట్లపై కూడా దాడి చేస్తామని ట్రంప్ గతంలో బెదిరించారు. అంతేకాకుండా, హర్మూజ్ జలసంధి భద్రత బాధ్యతను అమెరికా తీసుకోదని, చమురు అవసరమైన దేశాలు తమ నౌకలను తామే రక్షించుకోవాలని లేదా అమెరికా నుంచి చమురు కొనుగోలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ట్రంప్ హెచ్చరికలతో అంతర్జాతీయంగా

ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. యుద్ధం కారణంగా ఇప్పటికే దెబ్బతిన్న ఇరాన్ చమురు ఎగుమతులపై ఈ పరిణామాలు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఇరాన్‌పై ఆగని దాడులు.. శాశ్వత పరిష్కారం కావాలన్న అబ్బాస్ అరాఘ్చీ

- మొదటి పేజి తరువాయి


లక్ష్యమని ఇరాన్ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాఘ్చీ శనివారం స్పష్టం చేశారు. అమెరికా మీడియా తమ వైఖరిని తప్పుగా చిత్రీకరిస్తోందని ఆయన ఆరోపించారు.పాకిస్థాన్ మధ్యవర్తిత్వంతో ఇస్లామాబాద్‌లో అమెరికా అధికారులతో జరిగే చర్చలకు ఇరాన్ హాజరుకావడం లేదని వాల్ స్ట్రీట్ జర్నల్ కథనాన్ని ప్రచురించింది. ఈ కథనాన్ని ఖండిస్తూ అరాఘ్చీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ లో ఒక ప్రకటన విడుదల చేశారు. "చర్చల కోసం ఇస్లామాబాద్ వెళ్లడానికి మేము ఎప్పుడూ నిరాకరించలేదు. మధ్యవర్తిత్వ ప్రయత్నాల కోసం పాకిస్థాన్‌కు మేం కృతజ్ఞతలు తెలుపుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.ఈ ఏడాది ఫిబ్రవరి 28న టెహ్రాన్‌తో పాటు ఇతర ఇరాన్ నగరాలపై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేయడంతో ఈ వివాదం మొదలైంది. ఈ దాడుల్లో ఇరాన్ అత్యున్నత నాయకుడు అలీ ఖొమైనీ మరణించారు. దీనికి ప్రతిగా ఇరాన్ కూడా ఇజ్రాయెల్, మధ్యప్రాచ్యంలోని అమెరికా స్థావరాలపై క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేస్తోంది."మాపై రుద్దిన ఈ చట్టవిరుద్ధమైన యుద్ధానికి శాశ్వతమైన, నిశ్చయాత్మకమైన ముగింపు పలికే నిబంధనలే మాకు ముఖ్యం" అని అరాఘ్చీ తన ప్రకటనలో స్పష్టంగా పేర్కొన్నారు. తాత్కాలిక కాల్పుల విరమణ కన్నా, యుద్ధాన్ని పూర్తిగా ఆపే ఒప్పందంపైనే తమ దృష్టి ఉందని ఆయన పరోక్షంగా తేల్చిచెప్పారు.

# రూ.500 కోట్ల విలువైన.. ప్రభుత్వ భూమి కబ్జాపై ఫిర్యాదు..!

**ఆకుల సతీష్ ఆధ్వర్యంలో స్థానికులు శనివారం ఫిర్యాదు..**

- నిజాంపేట-బాచుపల్లిలో సర్కార్ జమీన్‌లో ఆక్రమణల పర్వం..!
- నిజాంపేటలో 13 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణల ఆరోపణలు..
- రూ.500 కోట్ల విలువైన భూమిని రక్షించాలని స్థానికుల డిమాండ్..
- జేసీబీలతో భూమి చదును చేస్తున్న ప్రైవేటు వ్యక్తులపై చర్యలకు ఫిర్యాదు..
- బాచుపల్లిలో ప్రభుత్వ భూమిపై నిర్మాణం చేపట్టిన సంస్థపై కూడా కంప్లైంట్..
- కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి..

-6 లో



# పెన్ పవర్ తెలంగాణ రౌండప్

# నకిలీ పత్తి విత్తనాల.. ముఠా గుట్టురట్టు



కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి..



నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తున్న మహీంద్రా బొల్లేరో వాహనం..

మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి..

**రూ.38 లక్షల విలువైన పత్తి విత్తనాలు- బొల్లేరో వాహనం సీజ్..**

- కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కోటిరెడ్డి-ఏసిపి శంకర్‌రెడ్డి పర్యవేక్షణలో తనిఖీలు..
- నిషేధిత 'బిజి-3' పత్తి విత్తనాల అక్రమ రవాణాపై పోలీసుల ప్రత్యేక నిఘా..
- మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో వాహన తనిఖీలు..
- మేడ్చల్ పోలీసులు- కుత్బుల్లాపూర్ జోన్ ఎస్‌ఓటి పోలీసుల జాయింట్ ఆపరేషన్..
- అనుమానాస్పదంగా వెళ్తున్న బొల్లేరో (ఏపి 39 విఈ 4038) వాహనం తనిఖీ..
- బొల్లేరోలో భారీగా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు సీజ్..
- ఈ నకిలీ విత్తనాలను కర్నూలు నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు సప్లై..
- మీడియా సమావేశంలో వెల్లడించిన కుత్బుల్లాపూర్ డిసిపి ఎన్.కోటిరెడ్డి..
- ప్రెస్‌మీట్‌లో మేడ్చల్ అడిషనల్ డిసిపి విష్ణు ప్రసాద్- మేడ్చల్ ఏసిపి శంకర్‌రెడ్డి..

-4లో

# అక్రమ చొరబాటుదారులపై.. బీజేపీ ఫిర్యాదు..!

**కొన్ని ప్రాంతాలలో వెంటనే కర్డన్ సెర్చ్ చేపట్టాలంటూ పోలీసులకు వినతి..**



దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న బీజేపీ నాయకులు..

- దుండిగల్‌లో అక్రమ చొరబాటుదారులపై భారతీయ జనతా పార్టీ ఫిర్యాదు..
- గండిమైసమ్మ, గాగిలాపూర్, మల్లంపేట్‌లో అనుమానితుల ఉనికిపై ఆరోపణ..
- స్థానిక అల్లర్లకు వీరే కారణమని అనుమానాలపై బీజేపీ ఫిర్యాదు..
- తక్షణమే కార్డన్ సెర్చ్ చేసి గుర్తింపు లేని వారిని అరెస్ట్ చేయాలన్న డిమాండ్..
- ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలకు దుండిగల్ పోలీసులకు బీజేపీ విజ్ఞప్తి..

**దుండిగల్, పెన్ పవర్, ఏప్రిల్ 4:** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులు, రోహింగ్యా ముస్లింల ఉనికి పెరుగుతోందన్న ఆరోపణలతో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) స్థానిక నాయకులు కలిసి శనివారం దుండిగల్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వెంటనే చర్యలు తీసుకోవాలని, అనుమానిత ప్రాంతాల్లో కర్డన్ సెర్చ్ నిర్వహించాలని పోలీసులను కోరారు.. బీజేపీ నేతల వివరాల ప్రకారం, గండిమైసమ్మలోని దొమ్మర పోచంపల్లి గ్రామ సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో, గాగిలాపూర్ విలేజ్ సర్వే నెంబర్ 214 ప్రభుత్వ భూమిలో, మల్లంపేట్ గ్రామ శివారు సర్వే నెం. 170 ప్రభుత్వ భూమిలో, పలు ఇతర ప్రాంతాల్లో గుర్తింపు పత్రాలు లేని వ్యక్తులు నివసిస్తున్నారనే సమాచారం తమకు అందిందని తెలిపారు.. ఈ అక్రమ నివాసితుల వల్లే స్థానికంగా ప్రేరేపిత అల్లర్లు జరుగుతున్నాయని వారు ఆరోపించారు.. ఈ నేపథ్యంలో, గుర్తింపు కార్డులు లేని వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని, చట్టబద్ధంగా విచారణ జరపాలని బీజేపీ నాయకులు పోలీసులను డిమాండ్ చేశారు. ప్రజల భద్రతకు ముప్పు కలిగించే ఎలాంటి పరిస్థితినైనా ముందుగానే అరికట్టాలని వారు పేర్కొన్నారు.. స్థానిక ప్రజల, శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా, పోలీసులు తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు పిసరి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దుండిగల్ విగ్నేశ్వర్ చారి, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు గోనే మల్లారెడ్డి, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు ధమ్మగారి సీతారామరెడ్డి, తురాయి భాను గౌడ్ తదితరులు పాల్గొన్నారు.. అదేవిధంగా సీనియర్ నాయకులు మల్లేష్ యాదవ్, ఆకుల మల్లేష్, ధమ్మగారి ప్రభాకర్ రెడ్డి, ఆకుల విజయ్, తలారి రాజ్ కుమార్, నామాల శ్రీకాంత్, జి మోహన్ రెడ్డి, నర్సింగ్ రావు, ఎం వెంకటేష్ నాయక్, ఎమ్ అతీష్ బాబు, సారా నవీన్, క్యాసారం రాజు, శ్రీధర్ గౌడ్, ఏలూరి విష్ణు తదితరులు హాజరయ్యారు

# ఏరు ఎడారి.. రైతన్న బతుకు తడారి..

- పాకాల ఏటిలో అడుగంటిన నీటి నిలువలు
- నీళ్లు లేక ఎండిపోతున్న వరి పంటలు
- ఇకా అందని 'ఎస్సారెస్పీ' నీరు
- నీళ్లు లేక అలమటిస్తున్న పశువులు
- రైతన్నలకు తప్పని సాగునీటి కష్టాలు
- ఆందోళనలో కౌలు రైతులు
- ఎస్ ఆర్ ఎస్ పి నీటిని అందించాలని రైతుల వేడుకోలు




-6లో



# జీడిమెట్ల పియస్ పరిధిలో..! పట్టుబడిన హైటెక్ డ్రగ్స్..

- రూ.63 లక్షల విలువైన 316 గ్రాముల మెథాంఫెటమైన్ డ్రగ్ స్వాధీనం..
- ఇన్‌స్టాగ్రామ్ లింక్‌తో డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించిన పోలీసులు..!
- ఇద్దరిని అరెస్టు చేయగా..! పరారీలో కీలక సప్లయర్ పూజిత్..
- ఇన్‌స్టాగ్రామ్ ద్వారా డ్రగ్స్ వ్యాపారానికి మార్గదర్శకం..
- కుత్బుల్లాపూర్ ఎస్‌ఓటి, జీడిమెట్ల పోలీసుల జాయింట్ ఆపరేషన్ సక్సెస్..
- ఎన్‌డిపిఎస్ చట్టం కింద నాన్-బెయిలబుల్ కేసు నమోదు, రిమాండ్..
- కుత్బుల్లాపూర్ ఎస్‌ఓటి, జీడిమెట్ల పోలీసులను అభినందించిన డిసిపి కోటిరెడ్డి.

-5 లో




01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి



కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కార్యాలయంలో ప్రెస్‌మీట్..


నకిలీ పత్తి విత్తనాలు తరలిస్తున్న మహీంద్రా బొల్లేరో వాహనం..

# నకిలీ పత్తి విత్తనాల.. ముఠా గుట్టురట్టు


కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ ఎన్.కోటిరెడ్డి..


మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి..

## రూ.38 లక్షల విలువైన పత్తి విత్తనాలు- బొల్లేరో వాహనం సీజ్..

- కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కోటిరెడ్డి-ఏసిపి శంకర్‌రెడ్డి పర్యవేక్షణలో తనిఖీలు..
- నిషేధిత 'బిజి-3' పత్తి విత్తనాల అక్రమ రవాణాపై పోలీసుల ప్రత్యేక నిఘా..
- మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో వాహన తనిఖీలు..
- మేడ్చల్ పోలీసులు- కుత్బుల్లాపూర్ జోన్ ఎస్ఓటి పోలీసుల జాయింట్ ఆపరేషన్..
- అనుమానాస్పదంగా వెళ్తున్న బొల్లేరో (ఏపి 39 విఈ 4038) వాహనం తనిఖీ.
- బొల్లేరోలో భారీగా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు సీజ్..
- ఈ నకిలీ విత్తనాలను కర్నూలు నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు సప్లై..
- మీడియా సమావేశంలో వెల్లడించిన కుత్బుల్లాపూర్ డిసిపి ఎన్.కోటిరెడ్డి..
- ప్రెస్‌మీట్‌లో మేడ్చల్ అడిషనల్ డిసిపి విష్ణు ప్రసాద్- మేడ్చల్ ఏసిపి శంకర్‌రెడ్డి..



**మేడ్చల్, పెన్ పవర్, ఏప్రిల్ 4:** మేడ్చల్ పి.యస్ పరిధిలో భారీగా నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణా ముఠాను పోలీసులు అరెస్ట్ చేసి, వాహనాన్ని స్వాధీన పరచుకున్నారు.. మేడ్చల్ పోలీసులు- కుత్బుల్లాపూర్ జోన్ ఎస్ఓటి పోలీసులు సంయుక్తంగా శుక్రవారం జరిపిన వాహన తనిఖీలలో భాగంగా ఈ పత్తి విత్తనాలు పట్టుబడినట్టు కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కోటిరెడ్డి మీడియా సమావేశంలో తెలియజేశారు.. శనివారం కుత్బుల్లాపూర్ డిసిపి కార్యాలయంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో డిసిపి కోటిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో శుక్రవారం (ఏప్రిల్-3న) కుత్బుల్లాపూర్ ఎస్ఓటీ పోలీసులు- మేడ్చల్ పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.. ఈ క్రమంలో అనుమానాస్పదంగా వెళ్తున్న బొల్లేరో (ఏపి 39 విఈ 4038) నెంబర్ గల వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా, అందులో భారీగా నకిలీ పత్తి విత్తనాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.. క్యాలీఫ్లవర్ కూరగాయల సంచుల కింద ఈ నకిలీ పత్తి విత్తనాల ప్యాకెట్‌లు, వాహనంలో తరలిస్తుండగా తనిఖీలు.. వాహనంలో రూ.30 లక్షల విలువైన, మొత్తం 3000 కేజీలు (3 టన్నులు) నకిలీ పత్తి విత్తనాల తోపాటు.. 8 లక్షల విలువైన బొలెరో వాహనాన్ని పోలీసులు స్వాధీన పరచుకున్నట్లు తెలిపారు..




కర్నూల్ నుంచి మహారాష్ట్ర నాగ్‌పూర్‌కు అక్రమంగా విత్తనాలను తరలించేందుకు ప్లాన్ చేశారు. పోలీసులు చెకింగ్ తప్పించేందుకు కాబేజీ సంచుల కింద విత్తనాలను దాచినట్లు విచారణలో వెల్లడైంది.. ఈ పోలీసుల ఆపరేషన్ ఉన్నతాధికారులు కుత్బుల్లాపూర్ డిసిపి కోటిరెడ్డి, మేడ్చల్ అడిషనల్ డిసిపి విష్ణు ప్రసాద్, మేడ్చల్ ఏసీపీ శంకర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.. ఈ ఆపరేషన్‌లో కీలకంగా పనిచేసిన అధికారులు ఎస్ఓటి ఇన్‌స్పెక్టర్ శ్యామ్ సుందర్, మేడ్చల్ క్రైమ్ విభాగం ఇన్‌స్పెక్టర్ పి.కిరణ్ పాల్గొనగా.. మేడ్చల్ పోలీసులు మరియు ఎస్ఓటి కుత్బుల్లాపూర్ బృందం సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను విజయవంతం చేశారు.. నకిలీ విత్తనాలను పూర్తిగా నిర్మూలించేందుకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తారని తెలిపారు. ప్రజలు కూడా సమాచారం అందించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు..


ప్రెస్‌మీట్‌లో ప్రదర్శించిన నకిలీ పత్తి విత్తనాలు..

## కర్నూలు 'టు' మహారాష్ట్రకు రవాణా..

ఈ నకిలీ విత్తనాలను కర్నూలు నుంచి హైదరాబాద్ మీదుగా మహారాష్ట్రకు తరలిస్తున్నట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు.. ఈ కేసులో ఇద్దరు నిందితులు చెవుల నర్సిములు- వాహన యజమాని డ్రైవర్ తలారి రమేష్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. విత్తనాల సరఫరా చేస్తున్న మరో ప్రధాన సూత్రదారి మగులూరి సాంబ శివరావు పరారీలో ఉన్నట్లు డిసిపి కోటిరెడ్డి తెలిపారు.. పరారీలో ఉన్న నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.. రైతులను మోసం చేసే ఇలాంటి నకిలీ విత్తనాలు రవాణా చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిసిపి కోటిరెడ్డి హెచ్చరించారు.. రైతులు నకిలీ విత్తనాలపై అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద సమాచారం ఉంటే వెంటనే సమీపంలో ఉన్న పోలీసులకు తెలియజేయాలని కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి సూచించారు..


మీడియా సమావేశంలో డిసిపి కోటిరెడ్డి..




డ్రగ్స్ కేసులో కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కోటిరెడ్డి ప్రెస్‌మీట్..

# జీడిమెట్ల పియస్ పరిధిలో..!

# పట్టుబడిన హైటెక్ డ్రగ్స్



కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి ఎన్.కోటిరెడ్డి..

- రూ.63 లక్షల విలువైన 316 గ్రాముల మెథాంఫెటమైన్ డ్రగ్ స్వాధీనం..
- ఇన్‌స్టాగ్రామ్ లింక్‌తో డ్రగ్స్ రాకెట్‌ను ఛేదించిన పోలీసులు..!
- ఇద్దరిని అరెస్టు చేయగా..! పరారీలో కీలక సప్లయర్ పూజిత్..
- ఇన్‌స్టాగ్రామ్ ద్వారా డ్రగ్స్ వ్యాపారానికి మార్గదర్శకం..
- కుత్బుల్లాపూర్ ఎస్ఓటి, జీడిమెట్ల పోలీసుల జాయింట్ ఆపరేషన్ సక్సెస్..
- ఎన్‌డిపిఎస్ చట్టం కింద నాన్-బెయిలబుల్ కేసు నమోదు, రిమాండ్..
- కుత్బుల్లాపూర్ ఎస్ఓటి, జీడిమెట్ల పోలీసులను అభినందించిన డిసిపి కోటిరెడ్డి.



పోలీసులకు పట్టుబడిన 316 గ్రాముల మెథాంఫెటమైన్ డ్రగ్..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఏప్రిల్ 4:** తెలంగాణ పోలీసులు మాదకద్రవ్యాలపై పటిష్ఠమైన నిఘా ఏర్పాటు చేసినా..! డ్రగ్స్ మాఫియా ఎప్పటికప్పుడు తమదైన శైలిలో ఎంచుకుంటున్న నూతన మార్గాలను పోలీసులు భగ్నం చేస్తున్నారు.. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో యువతను టార్గెట్ చేసి సాగుతున్న మత్తు దందాకు పోలీసులు చెక్ పెట్టారు.. నిన్న, మొన్నటి వరకు గంజాయితో పట్టుబడిన స్మగ్లర్లు, ఇప్పుడు అత్యంత ఖరీదైన డ్రగ్స్‌ను నగరంలోకి దిగుమతి చేయడం స్థానికంగా ఆందోళనకు గురిచేస్తుంది.. తెలిసీ తెలియని వయసులో ఉన్న యువతను మత్తులోకి దించుతున్నారు.. తాజాగా చింతల్ సమీపంలో కుత్బుల్లాపూర్ ఎస్ఓటీ, జీడిమెట్ల పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో ఏకంగా రూ. 63 లక్షలకు పైగా విలువైన 'మెథాంఫెటమైన్' డ్రగ్ పట్టుబడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది.. సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో పాటు మానవ మనుగడకు అత్యంత ప్రమాదకరంగా తయారైన ఈ మాదకద్రవ్యాల రవాణా నియంత్రణకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం "ఈగల్ టీమ్" కూడా నగరంలో నిత్యం దాడులు నిర్వహించి, ప్రజాప్రతినిధులను సైతం అరెస్ట్ చేస్తున్నది మనం చూస్తున్నం..

## పరారీలో ప్రధాన సూత్రదారి..

ఈ ఆపరేషన్‌లో డ్రగ్స్ అమ్ముతున్న జీడిమెట్లకు చెందిన వేముల సాయి కుమార్ (పెడ్లర్), అలాగే డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న జగద్గిరిగుట్టకు చెందిన తిరుమల అరవింద్ అలియాస్ మారి (కన్స్యూమర్)లను పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ ముఠాకు ప్రధాన సరఫరాదారుడిగా ఉన్న కుత్బుల్లాపూర్‌కు చెందిన 'పూజిత్' అనే వ్యక్తి ప్రస్తుతం పరారీలో ఉన్నాడు. పూజిత్ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వీరికి పరిచయమై, ఎక్కడ డ్రగ్స్ తీసుకురావాలి, ఎలా విక్రయించాలి అని గైడ్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది..



బాలానగర్ ఏసిపి బాలగంగి రెడ్డి..

## డ్రగ్ పరిమాణం ఆధారంగా.. నాన్-బెయిలబుల్ కేసునమోదు..

నిందితుల వద్ద దొరికిన డ్రగ్ పరిమాణం 50 గ్రాములు దాటితే చట్టప్రకారం 'కమర్షియల్ క్వాంటిటీ' కింద పరిగణిస్తారు. వీరు ఏకంగా 316 గ్రాముల మెథాంఫెటమైన్‌తో పట్టుబడటంతో, వీరిపై "ఎన్‌డిపిఎస్" చట్టం (సెక్షన్లు 8(c) r/w 22(c), 27(b), 29) కింద క్రైమ్ నంబర్ 306/2026 తో నాన్-బెయిలబుల్ కేసు నమోదు చేసినట్లుగా డిసిపి కోటిరెడ్డి ప్రెస్‌మీట్‌లో తెలిపారు. నిందితులను జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు..

## రివార్డు ప్రకటించి-పోలీసులను అభినందించిన డిసిపి..

చట్టవిరుద్ధమైన డ్రగ్స్ విక్రయాలు, వాడకంపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.. అనుమానాస్పద డ్రగ్స్ కార్యకలాపాలు, నకిలీ విత్తనాలు, లేదా నకిలీ ఆరోగ్య ఉత్పత్తుల తయారీకి సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసి సమాజాన్ని కాపాడటంలో భాగస్వాములు కావాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బేస్ లెవెల్‌లో డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు కూడా ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. కాగా ఈ భారీ డ్రగ్స్ ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కుత్బుల్లాపూర్ ఎస్ఓటి, జీడిమెట్ల పోలీసులను కుత్బుల్లాపూర్ జోన్ డీసీపీ కోటిరెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వారికి తగిన రివార్డులు అందజేస్తామని తెలిపారు.

## పక్కా సమాచారంతో దాడులు..

శుక్రవారం పోలీసుల తనిఖీలలో పట్టుబడిని డ్రగ్స్ అంశంపై కుత్బుల్లాపూర్ జోన్ డిసిపి కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో డిసిపి కోటిరెడ్డి వివరాలను తెలియజేశారు.. ఈ పత్రికా సమావేశంలో అడిషనల్ డీసీపీ పురుషోత్తమరావు, ఏసిపి బాలగంగి రెడ్డి, ఎస్ఓటి అడిషనల్ డీసీపీ విశ్వప్రసాద్, జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్, ఎస్ఓటి సిఐ శ్యాంప్రసాద్, ఎస్ఓటి ఎస్ఐ రామనారాయణ , సిబ్బంది పాల్గొన్నారు.. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ కమాన్ సమీపంలో ఉన్న గణేష్ నగర్‌లో చట్టవిరుద్ధంగా డ్రగ్స్ విక్రయాలు జరుగుతున్నాయన్న విశ్వసనీయ సమాచారంతో కుత్బుల్లాపూర్ ఎస్ఓటి, జీడిమెట్ల పోలీసులు వ్యూహాత్మకంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అత్యంత ఖరీదైన డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఇద్దరిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. నిందితుల నుంచి 316 గ్రాముల "మెథాంఫెటమైన్" రూ. 63,20,000,- రెండు తూకం వేసే యంత్రాలు (విలువ రూ. 8,000), 1 మొబైల్ ఫోన్ (విలువ రూ. 10,000) లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మొత్తం రూ. 63 లక్షల 38 వేలు ఉంటుందని పోలీసులు తెలిపారు..



# ఏరు ఎడారి... రైతన్న బతుకు తడారి












- పాకాల ఏటిలో అడుగంటిన నీటి నిలువలు
- నీళ్లు లేక ఎండిపోతున్న వరి పంటలు
- ఇకా అందని 'ఎస్సారెస్పీ' నీరు
- నీళ్లు లేక అలమటిస్తున్న పశువులు
- రైతన్నలకు తప్పని సాగునీటి కష్టాలు
- ఆందోళనలో కౌలు రైతులు
- ఎస్ ఆర్ ఎస్ పి నీటిని అందించాలని రైతుల వేడుకోలు

**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 4:** మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో తలాపునే పాకాల ఏరు ఉన్నా ప్రజల పశువుల దాహార్తిని తీర్చేందుకు ఇటు పంటల సాగుకు చుక్క నీరు లేకుండా వట్టిపోయింది ఇసుకరాళ్లతో ఏరు ఎడారిని తలపిస్తోంది చెక్ డ్యాం గొంతేండి నోరు తెరిచింది మును పెన్నడూ లేని విధంగా ఫిబ్రవరి లోనే త్రాగు సాగు నీటి ఎద్దడి తీవ్ర రూపం దాల్చడం గార్ల పట్టణ ప్రజలకు ఏటి పరివాహక ప్రాంత ఆయకట్టు రైతులకు శాపంగా మారింది గత పాలకుల హయాంలో పాకాల ఏటిపై చెక్ డ్యాం నిర్మించారు వర్షాకాలంలో ఉప్పొంగి ప్రవహిస్తూ నీరు వృధాగా పోతుంది ఇలా ప్రతి సంవత్సరం యాసంగిలో సాగుచేసిన వరి పంటలకు నీటి కొరత ఏర్పడి ఎకరం కూడా పారని పరిస్థితి నెలకోందడంతో పంటలు ఎండిపోతున్నాయి పాకాల ఏటి పరివాహక ప్రాంత ఆయకట్టు రైతులు ప్రతి సంవత్సరం మాదిరిగానే రబీ సీజన్ లో సుమారుగా 100 ఎకరాల్లో వరి పంటను సాగు చేశారు కానీ పరిస్థితి తారు మారయింది పంట చేతికొచ్చే సమయంలో ఏటిలో నీళ్లు పూర్తిగా అడుగంటి పోవడంతో కష్టపడి కంటికి రెప్పలా కాపాడుకుంటున్న పంటలుపొట్ట దశలో నీరు లేక కళ్లెదుటే ఎండిపోతున్నాయి ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు రైతుల గోడును ఆలకించి ఎస్సారెస్పీ నీళ్లను పాకాల ఏటిలోకి వదిలి పంటలను కాపాడాలని వేడుకుంటున్నారు.


## ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయాలి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్

ప్రతి సంవత్సరం ఏప్రిల్ చివర ఎంతో కొంత సాగు తాగునీటి కి కొరత ఏర్పడేది ప్రజలు సమీప బావులను ఆశ్రయించేవారు ఈ సంవత్సరం ఎండలు మండిపోవడంతో భూగర్భ జలాలు అడుగంటడంతో ఫిబ్రవరి లోనే నీటి ఎద్దడి ముందుగానే తలెత్తిందని గార్ల పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఎస్ ఆర్ ఎస్ పి నీటిని విడుదల చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు వేసవి ప్రారంభంలోనే ఎండలు మండుతుండటంతో పాకాల ఏటిలో నీళ్లు లేక సమీప గ్రామాల నుండి వచ్చే పశువులు గొర్రెలు మేకలు ఇతరత్రా మూగజీవాలు ఎండ తాపానికి తట్టుకోలేక అల్లాడిపోతూ ఉసురుమంటూ వెనుదిరుగుతున్నాయి పశువుల దాహార్తి తీర్చేందుకు పంటల సాగుకు తక్షణమే నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు

---


# రూ.500 కోట్ల విలువైన.. ప్రభుత్వ భూమి కబ్జాపై ఫిర్యాదు..!

బాచుపల్లి తహశీల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తున్న ఆకుల సతీష్ టీమ్..



### ఆకుల సతీష్ ఆధ్వర్యంలో స్థానికులు శనివారం ఫిర్యాదు..

- నిజాంపేట-బాచుపల్లిలో సర్కార్ జమీన్‌లో ఆక్రమణల పర్వం..!
- నిజాంపేటలో 13 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణల ఆరోపణలు..
- రూ.500 కోట్ల విలువైన భూమిని రక్షించాలని స్థానికుల డిమాండ్..
- జేసీబీలతో భూమి చదును చేస్తున్న ప్రైవేటు వ్యక్తులపై చర్యలకు ఫిర్యాదు..
- బాచుపల్లిలో ప్రభుత్వ భూమిపై నిర్మాణం చేపట్టిన సంస్థపై కూడా కంప్లైంట్..
- కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి..



కోర్టు ఆర్డర్ పేరుతో ఇటాచ్చీలతో చదును చేయడానికి యంత్రాలు సిద్ధం..

## ప్రభుత్వ భూమిలో ఆకృతి కన్‌స్ట్రక్షన్‌కి రోడ్డు నిర్మాణం..

బాచుపల్లి పరిధిలోని సర్వే నంబర్ 454లో ఆకృతి కన్‌స్ట్రక్షన్ సంస్థ ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి రహదారి నిర్మాణం చేపట్టిందని మరో ఆరోపణ వెలుగులోకి వచ్చింది. ఈ భూమిని వెంటనే స్వాధీనం చేసుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.. ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోర్టు కేసుల్లో సరైన కౌంటర్ దాఖలు చేసి ప్రభుత్వ ఆస్తులను రక్షించాలని, భూములకు ఫెన్సింగ్ వేసి భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు..ప్రజా ఆస్తుల పరిరక్షణలో అధికారుల వైఫల్యమా..? లేక రాజకీయ అండతో సాగుతున్న భూదందానా..? అన్న ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని ఆకుల సతీష్ అన్నారు.. ఈ కార్యక్రమంలో అమలేశ్వరి, సుహాసిని శక్తి, కవితా రెడ్డి, హనుమయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఏప్రిల్ 4:** నిజాంపేట, బాచుపల్లి పరిధిలో ప్రభుత్వ భూములపై జరుగుతున్న అక్రమ ఆక్రమణలు తీవ్ర ఆందోళనకు దారితీస్తున్నాయి.. రూ. కోట్లు విలువైన ప్రజా ఆస్తులు కబ్జాకు గురవుతున్నాయన్న ఆరోపణలతో తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులను నిలదీశారు.. వివరాల్లోకి వెళ్ళితే.. నిజాంపేట పరిధిలోని సర్వే నంబర్లు 233/22, 24, 25, 26, 27లో ఉన్న సుమారు 13 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని స్థానికులు ఆరోపించారు. ఈ విషయంపై ఎమ్మార్వో కార్యాలయంలో ఫిర్యాదు సమర్పించారు. ముఖ్యంగా సర్వే నంబర్ 233/22లో దాదాపు 3000 గజాల భూమిని కల్వకుంట్ల కన్నారావు ఆక్రమించి ఫెన్సింగ్ ఏర్పాటు చేసినట్లు ఆకుల సతీష్ ఆరోపించారు.. అదేవిధంగా సర్వే నంబర్లు 233/24, 25, 26, 27లోని లావణ్య పట్టా ప్రభుత్వ భూమిపై కొంతమంది ప్రైవేటు వ్యక్తులు కోర్టు ఉత్తర్వులు తమకు అనుకూలంగా ఉన్నాయని చెబుతూ, అధికార పార్టీ నేతల మద్దతుతో జేసీబీలతో భూమిని చదును చేయడం ప్రారంభించారని స్థానికులు పేర్కొన్నారు..గత ఆదివారం ఉదయం నుంచే ఈ పనులు ప్రారంభమయ్యాయని వారు తెలిపారు.. దాదాపు రూ. 500 కోట్లు విలువ చేసే ఈ భూమిని కాపాడాలని, భవిష్యత్తులో మినీ స్టేడియం నిర్మాణానికి కేటాయించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ భూములు ఇలా కబ్జాకు గురవుతుంటే అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి..




ప్రభుత్వ భూమిలో రోడ్డు నిర్మాణం చేపట్టిన "ఆకృతి కన్‌స్ట్రక్షన్" అపార్ట్మెంట్ సముదాయం..

## పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ఒకరు మృతి, మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

**పెద్దపల్లి: పెన్ పవర్:** గోదావరిఖనిలోని రాజేష్ థియేటర్ వద్ద అతి వేగంగా వచ్చి కరెంట్ స్తంభాన్ని కారు ఢీకొట్టింది. కారు ముందు భాగం నుజ్జునుజ్జు అవ్వడంతో, కారులో నలుగురు వ్యక్తులు ఇరుక్కున్నారు. ఈ ప్రమాదంలో శ్రీధర్ అనే సింగరేణి ఉద్యోగి మృతిచెందగా, తీవ్ర గాయాలపాలైన మరో ముగ్గురిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

## కేరళం ప్రచారంలో సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు:

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్: పెన్ పవర్:**కేరళం ప్రచారంలో సీఎం రేవంత్ బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేశారని కేంద్రమంత్రి కిషన్రెడ్డి అన్నారు. బీసీలకు అన్యాయం చేశామని చెప్పుకుంటున్నారని, కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల హామీలతోనే ఎన్నికల్లో గెలిచిందన్నారు. తెలంగాణకు ఏం చేశారని కేరళంలో రేవంత్ ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ చేసిన తరహాలోనే రేవంత్రెడ్డి కూడా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.

# రాములమ్మ శాపనార్థాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 4, పెన్ పవర్:** కాంగ్రెస్ పార్టీ నాయకురాలు.. ఎమ్మెల్సీ విజయశాంతి.. ఉరఫ్ రాములమ్మ.. ఇటీవల మండలి సమావేశా ల్లో చివరి రోజు పెద్ద ఎత్తున మాట్లాడిన విషయం తెలిసిందే. తెలంగాణ ఉద్యమంలో పాలు పంచుకున్న వారికి న్యాయం చేయాలని.. లేక పోతే.. కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్ర హీనంగా మిగిలిపోతుందని ఆమె సంచ లన వ్యాఖ్యలు చేశారు. అంతేకాదు.. 25 వేల రూపాయల పింఛను, ఉద్యోగాలు, భూములు ఇవ్వాలని కూడా సూచించారు. దీనిపై వేసిన కమిటీ కాలయాపన కమిటీగా ఉందన్నారు. ఉద్యమ కారుల తరఫున విజయశాంతి మండలిలో పలు వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంపై( బీ ఆర్ ఎస్)పైనా విమర్శలు చేసినా.. అవి సునిశితంగా సున్నితంగా ఉన్నాయన్న వాదన వినిపించింది. ఇక, ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీలో గుసగుస మొదలైంది. ఆమె లేవనెత్తిన అంశాలపై ఎవరూ విభేదిం చకపోయినా.. ఆమె తీరును మాత్రం కొందరు తప్పుబడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేలా.. బీఆర్ ఎస్ వంటి ప్రత్యర్థి పార్టీలకు ఊతమిచ్చేలా ఆమె వ్యాఖ్యానించారని ఓ మంత్రి ఆఫ్ దిరికార్డుగా అన్నారు. ఇదే మాట మరికొందరు కూడా చెబుతున్నారు. గతంలో బీఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు.. విజయశాం తి ప్రకటనలకే పరిమితం అయ్యారని అప్పట్లో ఎందుకు ప్రశ్నించలేదని వ్యాఖ్యానించడం గమనార్హం. అంతేకాదు.. ఇప్పుడు సొంత పార్టీ ప్రభుత్వం ఎన్నో అమలు చేస్తోందని.. కానీ, విజయశాంతికి అవేవీ కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం పింఛన్లు ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించారు. కానీ.. విజయశాంతి ప్రత్యేక ఎజెండా పెట్టుకుని మాట్లాడారని.. ఒక వర్గాన్ని రెచ్చగొట్టే ధోరణి కనిపించిందని మెజారిటీ నాయకులు వ్యాఖ్యానించారు. . కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నప్పటికీ.. రాములమ్మ ప్రత్యేక శైలిని అవలంభిస్తున్న విషయం తెలిసిందే. రాష్ట్రస్థాయి నాయకుల కంటే కూడా ఆమె జాతీయ స్థాయి నాయకులతోనే ఎక్కువగా టచ్‌లో ఉంటున్నారు. అంతేకాదు.. రాష్ట్ర ప్రభుత్వ పనిలోనూ ఆమె భాగస్వామ్యం తక్కువగానే ఉంది. కొన్ని కొన్నిసందర్భాల్లో అసలు లేనే లేదన్న వాదన కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే గత రెండు రోజులుగా విజయశాంతి వ్యవహారంపై పార్టీలో చర్చసాగుతోంది.

**రేసులో మహేశ్ గౌడ్, విజయశాంతి, రాజగోపాల్..**

రెండు బెర్తులనే ఫిలప్ చేస్తే..ఆశావహులను ఎలా సంతృప్తి పరుస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి అమాత్య యోగం కోసం గట్టి పట్టుబడుతున్నారు. ఇక బీసీ వర్గం నుంచి కూడా పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ పేరు ప్రధానంగా చర్చకు వస్తున్నా..విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, బీర్ల అయిలయ్య వంటి వారు పోటీ పడుతున్నారు. విజయశాంతి పేరు కూడా రేసులో ప్రధానంగా వినిపిస్తోంది. అయితే రెండు బెర్తుల కోసం అరడజను మంది ఆశావహులు సీరియస్‌గా ట్రై చేస్తుండటంతో ఎవరికి అవకాశం కల్పిస్తారనే ఉత్కంఠ కంటిన్యూ అవుతోంది.ఖాళీగా ఉన్న రెండు మంత్రి పదవులపై అటు రాములమ్మకు..ఇటు రాజన్న బోలెడు ఆశలు పెట్టుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఈ ఇద్దరిది స్పెషల్ కాంబినేషన్. మనుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ విజయశాంతి. ఈ ఇద్దరి కల, ఆశ ఒకటే. అదే క్యాబినెట్ మినిస్టర్. అయితే అమాత్య యోగం కోసం వెయిటింగ్‌లో ఉన్న వీళ్లిద్దరు..తమకు మంత్రివర్గంలో చోటు దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్నారు. ఈ క్రమంలోనే సమయం సందర్భం దొరికినప్పుడుల్లా సొంత ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా కామెంట్స్ చేస్తున్నారు.ఈ మధ్యే అటు మండలిలో రాములమ్మ, ఇటు అసెంబ్లీ రాజగోపాల్‌రెడ్డి చేసిన కామెంట్స్ అధికార కాంగ్రెస్‌ను ఇరకాటంలో పడేశాయన్న చర్చ నడుస్తోంది. వారి అసంతృప్తి చల్లార్చేందుకు హస్తం పార్టీ పెద్దలు పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది. రాజగోపాల్‌రెడ్డికి అధిష్టానమే హామీ ఇచ్చి ఉండటంతో ఆయనకు బెర్త్ పక్కా అంటున్నారు. ఇక లేడీ ఫైర్ బ్రాండ్‌గా..బీఆర్ఎస్‌పై బాణాలు ఎక్కు పెట్టాలంటే రాములమ్మకు మంత్రివర్గంలోకి తీసుకుంటే బాగుంటుందన్న చర్చ జరుగుతోందట.ఇప్పటికే రెండున్నరేళ్ల పాలన పూర్తి కావొస్తోంది. ఎన్నికలకు ఇంకో రెండున్నరేళ్లే ఉన్నట్లు. ఈ అంశాన్ని దృష్టిలో క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న రెండు బెర్తుల భర్తీపై ఫోకస్ పెట్టింది. అయితే విప్‌లుగా పని చేస్తున్న వారు ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్నారు. గతంలో ఇద్దరికి ప్రమోషన్ దక్కగా..మరో ఇద్దరు కూడా అమాత్య యోగం కోసం వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్నారు. విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య ఇద్దరు కూడా మంత్రివర్గంలో ఛాన్స్ కోసం ఆశలు పెట్టుకున్నారు.మున్నూరుకాపు సామాజిక వర్గం నుంచి ఆది శ్రీనివాస్..యాదవ సామాజిక వర్గం నుంచి బీర్ల అయిలయ్య తనకు క్యాబినెట్‌లో చోటు కల్పించాలని కోరుతున్నారు. అయితే విస్తరణకే పరిమితం అయితే మాత్రం ఈ ఇద్దరి ఆశలు నెరవేరుతాయో లేదోనన్న డైలమా కంటిన్యూ అవుతోంది. క్యాబినెట్ విస్తరణతో పాటు షఫ్లింగ్ చేస్తే మాత్రం ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్యకు ప్రమోషన్ దక్కే చాన్సెస్ ఎక్కువగా ఉన్నాయంటున్నారు. అదే జరిగితే ఇప్పటికే క్యాబినెట్‌లో ఉన్నవారిలో ఎవరికి ఉద్వాసన పలుకుతారన్నది మరో చర్చ. క్యాబినెట్ ఎక్స్‌ప్యాన్షన్‌తోనే సరిపెడుతారా? లేక ప్రక్షాళన చేస్తారా అనేది చూడాలి.

## ఎవరి ట్రాప్ లో ఎవరు...

**విజయవాడ, ఏప్రిల్ 4, పెన్ పవర్:**

అమరావతి రాజధాని ఎపిసోడ్ లో అధికార టీడీపీ విపక్ష వైసీపీ ఇద్దరూ ఢీ కొడుతున్నారు. ఎవరి ఆలోచనలు వారివిగా ఉన్నాయి. అమరావతి అసాధ్యం అని వైసీపీ అంటూంటే భవిష్యత్తు రాజధాని అని టీడీపీ అంటోంది. ఈ నేపథ్యంలో జగన్ మావిగాన్ పేరుతో ప్లాన్ బీని ప్రకటించారు. ఇక కూటమి అయితే అమరావతి చట్టబద్ధత మీద సంబరాలు చేసుకుంటోంది. వైసీపీని అమరావతి ద్రోహిగా టీడీపీ విమర్శిస్తూంటే వైసీపీ ఏపీకి అమరావతి రాజధాని ఒక అంతులేని కథ యాభై ఏళ్ళు అయినా పూర్తి కాదంటోంది. ఇలా అమరావతి మీద హీటెడ్ డిస్కషన్ తో ఎవరి ట్రాప్ లో ఎవరు పడుతున్నారు అన్నదే ఇపుడు చర్చగా ఉంది. గడచిన మూడు రోజులుగా వైసీపీ మీద ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర స్థాయిలో విమర్శిస్తున్నారు దాని కంటే ముందు మార్చి 28న అమరావతికి చట్టబద్ధత కోసం ప్రత్యేక శాసనసభ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కూడా వైసీపీ తీరు మీదనే కూటమి ఎమ్మెల్యేలు మంత్రులు విరుచుకుపడ్డారు. ఈ సమావేశానికి వైసీపీ గైర్ హాజరు అయింది. నిజానికి వైసీపీ వస్తుందని ఒక దశలో అంతా అనుకున్నారు. కానీ అది జరగలేదు. అలా వైసీపీ వ్యూహాత్మకంగా సాగించిన అమరావతి రాజధాని ఎపిసోడ్ లో తనదైన ఎత్తుగడలు పార్లమెంట్ సాక్షిగా పదును తేరాయి. దాంతో టీడీపీకి ఇది ఇబ్బందికరంగా మారిందా అన్న చర్చ వస్తోంది. ఏపీలో రెండు పార్టీలు దశాబ్దాల రాజకీయ వైరం అన్నది అయిదు కోట్ల మంది ప్రజలకు తెలిసిందే. కానీ దేశమంతా చూసే పార్లమెంట్ లో వైసీపీ వ్యవహరించిన తీరు అయితే టీడీపీని ఇబ్బంది పెట్టిందనే అంటున్నారు. మొత్తం యాభై పార్టీలు కలసి అమరావతి రాజధానికి మద్దతుగా నిలిస్తే వైసీపీ మాత్రం వ్యతిరేకించి వాకౌట్ చేసింది. పైగా ఏపీకి చెందిన ఒక పార్టీ అమరావతి రాజధాని విషయంలో తాము ససేమిరా మద్దతు ఇవ్వమని అక్కడ రైతులకు అన్యాయం జరుగుతోంది అంటూ ఎలుగెత్తి చాటింది. అయితే బిల్లు పాస్ అయింది కానీ ఈ విషయం అయితే చర్చకు జాతీయ స్థాయిలోనూ వచ్చింది. ఇదే ఇపుడు టీడీపీని మరింతగా ఇరిటేట్ చేస్తోందా అన్నదే చర్చ. బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ మీద నిప్పులు చెరిగారు. ఒక్క వైసీపీ మినహా దేశంలోని అన్ని పార్టీలు ఏపీ రాజధాని అమరావతికి అండగా నిలిచాయని చంద్రబాబు చెప్పుకొచ్చారు. పార్లమెంటు ఉభయ సభల్లో అన్ని రాజకీయ పార్టీలూ, ఎంపీలు అమరావతి చట్టబద్ధత కల్పించే బిల్లుపై మద్దతు పలికితే ఒక్క వైసీపీ ఎంపీలు మాత్రమే వ్యతిరేకించి వాకౌట్ చేశారని ఆయన వ్యాఖ్యానించారు. కొందరికి రాష్ట్రం గురించి తెలియదని రాష్ట్రంతో అవసరం కూడా ఉండకపోవచ్చు కానీ అలాంటి పార్టీలు కూడా రాజధాని చట్ట బద్ధత కల్పించే బిల్లుకు సహకరించాయి, అనుకూలంగా ఓటేశాయని బాబు గుర్తు చేశారు. ఏపీలో ఓట్లు పొంది ఇక్కడి నుంచి ఎంపీలుగా ఎన్నికైన వ్యక్తులు రాష్ట్రానికే ద్రోహం చేసేలా వ్యవహరించారని బాబు మండిపడ్డారు. అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లును వ్యతిరేకించారని అన్నారు. దేశంలోని పార్టీలన్నీ ఓవైపు ఉంటే వైసీపీ మాత్రం మరో వైపు నిలిచిందని బాబు విమర్శించారు. వైసీపీ మాత్రమే రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా వ్యవహరించిందని ఆయన ఆరోపించారు. రాష్ట్రం నాశనమైనా పర్వాలేదనే రీతిలో వైసీపీ ఆలోచిస్తోందని బాబు ఫైర్ అయ్యారు. కుట్రలు..కుతంత్రాలు : అమరావతి రాజధాని విషయంలో వైసీపీ చాలా డ్రామాలు ఆడిందని బాబు విమర్శించారు. అమరావతి మీద వైసీపీ వారు అడుగడుగునా కుట్రలు, కుతంత్రాలు చేస్తూనే ఉన్నారని అన్నారు. తుగ్లక్ లు కొత్తగా పాలనలోకి వచ్చి రాజధానిని ప్రతీసారీ మారుస్తామంటే ఎలా అని బాబు ప్రశ్నించరు. దీనికి అర్థం ఉంటుందా అని నిలదీశారు. శాశ్వత రాజధాని అని పార్లమెంటు చట్టం చేస్తే దానిని కూడా మార్చేస్తామని మాట్లాడతారా అని జగన్ మీద గుస్సా అయ్యారు. ఇదేం రాజకీయమని అంటూనే ఇలాంటి నాయకులు ఉండటం రాష్ట్ర దౌర్భాగ్యం అని బాబు అసహనం వ్యక్తం చేశారు.

## ఇబ్రహీంపట్నం, క్యాతనపల్లి మున్సిపాలిటీల చైర్మన్ పదవులు బీఆర్ఎస్ కైవసం




**హైదరాబాద్, ఏప్రిల్ 4, పెన్ పవర్:**రాష్ట్రంలో వాయిదా పడుతూ వస్తున్న ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యింది. 2026 ఏప్రిల్ 04వ తేదీన జరిగిన జరిగిన ఎన్నికలో మున్సిపాలిటీ చైర్మన్ పదవిని బీఆర్ఎస్ కైవసం చేసుకుంది. ఆ పార్టీకి చెందిన టెకుల సుదర్శన్ రెడ్డి చైర్మన్ గా ఎన్నికయ్యారు. దీ=ా చైర్మన్ అభ్యర్థిగా సుదర్శన్ రెడ్డి, కాంగ్రెస్ చైర్మన్ అభ్యర్థిగా ఆకుల యాదగిరి పేరు ప్రతిపాదించగా.. బీఆర్ఎస్ అభ్యర్థి చైర్మన్ గా ఎన్నికయ్యారు. చైర్మన్ ఎన్నిక వాయిదా వేయాలని కాంగ్రెస్ కౌన్సిలర్లు కోరారు. ముగ్గురు కౌన్సిలర్లపై కోర్టులో కేసు కొనసాగుతుందని ఎన్నికల అధికారి దృష్టికి తెచ్చారు. అయితే కోర్టు ఆదేశాలతో ఎన్నిక నిర్వహిస్తున్నట్లు ఎన్నికల అధికారి చెప్పారు. దీంతో ఓటింగ్ ప్రక్రియపై అభ్యంతరం తెలుపుతూ కాంగ్రెస్ వాకౌట్ చేసింది. మరోవైపు మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవిని కూడా బీఆర్ఎస్ దక్కించుకుంది. మున్సిపల్ చైర్మన్ గా సంధ్యారాణి ఎన్నికైంది. సీపీఐ మద్దతుతో చైర్మన్ పదవి దక్కించుకుంది. కాంగ్రెస్ కౌన్సిలర్లు, చైర్మన్ అభ్యర్థి ఎన్నికకు దూరంగా ఉన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# పాకాల ఏటికి శ్రీరామ్ సాగర్ నీటిని విడుదల చేయాలి



**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 4:** పాకాల ఇంటికి శ్రీరామ సాగర్ నీటిని తక్షణమే విడుదల చేసి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని సిపిఐ పార్టీ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న డిమాండ్ చేశారు మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలోని స్థానిక పాకాల ఏటిలో నీరు పూర్తిగా అడుగంటిపోవడంతో పంటలకు నీరులేక ఎండుతున్నాయని శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అడుగంటిన పాకాల ఏటిలో నిలబడి నిరసన తెలియజేశారు అనంతరం ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాల ఏరు ఆయకట్టు కింద సాగుచేసిన పంటలకు మూగజీవాలకు సైతం నీరు లేకపోవడంతో రైతులు కష్టించి సాగుచేసిన వరిపైరు ఎండిపోతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. పంట చేతికొచ్చే సమయంలో సాగునీరు లేకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. నీరు లేని కారణంగా మూగజీవాలు ఎండ తీవ్రతకు తట్టుకోలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి.. శ్రీరామ్ సాగర్ నుంచి పాకాల ఏటికి నీటిని విడుదల చేసి రైతుల పంటలు మూగజీవాల ప్రాణాలు కాపాడాలని ఆయన కోరారు ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు మాగం లోకేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టర్ పనులకు పంచాయతీ ట్రాక్టర్ వినియోగం

**గార్ల, పెన్ పవర్, ఏప్రిల్ 4:**

మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలోని స్థానిక పుట్టకోట బజార్ కు చెందిన బుడిగ రవి శనివారం మరణించగా అతని దహన సంస్కారాలకు పాకాల ఏటిలో నీరు లేకపోవడం పంచాయతీ వాటర్ ట్యాంక్ తో నీరు అందించాలని కోరినా పట్టించుకోకుండా పంచాయతీ ట్రాక్టర్ ను కాంట్రాక్ట్ పనులకు వాడుకుంటున్న సర్పంచ్ భర్త పై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పనులకు మాత్రమే ఉపయోగించాల్సిన ట్రాక్టర్ ను వ్యక్తిగత కాంట్రాక్టు పనులకు ఉపయోగిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. చనిపోయిన వ్యక్తి దహన సంస్కారాలకు హాజరైన కుటుంబానికి,బంధువులకు వాటర్ ట్యాంకు ద్వారా నీళ్లు పోయా కుండా సిసి రోడ్డు పనులకు వినియోగించడం పట్ల ఆయన ఆవేదన వెలబుచ్చారు. పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్ ను తన వ్యక్తిగత కాంట్రాక్టు పనులకు ఉపయోగించడంతో పాటు పంచాయతీ కార్మికులను సిసి రోడ్డుకు నీళ్లు క్యూరింగ్



చేయడానికి ఉపయోగించడం పంచాయతీ కార్యక్రమాలలో సర్పంచ్ కాకుండా తన భర్త వ్యవహరిస్తున్న ప్రజాధనశీ దుర్వినియోగం చేస్తున్నాడని
పంచాయితీ పనులకు ఉపయోగించాల్సిన పంచాయతీ ట్రాక్టర్ ను కాంట్రాక్టర్ పనులకు ఉపయోగిస్తున్న గార్ల సర్పంచ్ భర్త పై తక్షణమే జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల పంచాయతీ ప్రజలను సమీకరించి సిపిఎం ఆధ్వర్యంలో దశలవారీగా ఆందోళనలు చేపడుతామని ఆయనహెచ్చరించారు.

# టీఆర్ఎస్ పేరు వాడేసుకుంటారా

**హైదరాబాద్, ఏప్రిల్ 4, పెన్ పవర్:**

టీఆర్ఎస్ (తెలంగాణ రాష్ట్రసమితి).. ఒకప్పుడు గ్రామ గ్రామాన నినదించిన పేరు.. వినిపించిన పేరు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి తెలంగాణ ఆవిర్భావం వరకు.. కూడా టీఆర్ ఎస్ తెలంగాణ పల్లె నుంచి పట్నం వరకు ప్రజల నరాల్లో జీర్ణించుకుపోయింది. పూర్తిస్థాయి పేరు పలకడం రాని వారు కూడా -టీఆర్ఎస్- జపం చేసిన రోజులు ఇంకా గుర్తుండే ఉన్నాయి. టీఆర్ ఎస్ అధినేత కేసీఆర్.. అధికారంలోకి వచ్చిన ఏడు సంవత్సరాల వరకు టీఆర్ ఎస్ పార్టీనే ఉంది. ఆ తర్వాత.. దానిని బీఆర్ ఎస్‌గా మార్పు చేశారు. .. ఇప్పుడు ఈ -టీఆర్ ఎస్- పేరును వినియోగించుకునే దిశగా కేసీఆర్ తనయ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అడుగులు వేస్తున్నారా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. ప్రస్తుతం టీఆర్ ఎస్ ఖాళీగా ఉందని.. దానిని ఎవరూ వినియోగించుకోవడం లేదని.. దీనిని ఎవరైనా వినియోగించుకునే సౌకర్యం ఉందని కవిత వ్యాఖ్యానించారు. దీనిని బట్టి.. ఆమెస్థాపించ బోయే కొత్త పార్టీకి ఈ పేరు పెట్టినా ఆశ్చర్యంలేదన్న వాదన వినిపిస్తోంది వాస్తవానికి కొన్ని రోజుల కిందట.. కవిత..




తన పార్టీ పేరును తెలంగాణ -జాగృతి-గానే పేర్కొన్నారు. ఈ పేరునే కేంద్ర ఎన్నికల సంఘంలో నమోదు చేసేందుకు ఇచ్చినట్టు ప్రచారం కూడాఉంది. కానీ, ఇంత లోనే ఆమె తనదైన శైలిలో వ్యూహం మార్చినట్టు తెలుస్తోంది. తెలంగాణ జాగృతి కంటే.. -టీఆర్ఎస్- పేరు ఇప్పటికే ప్రజలకు చేరువైన నేపథ్యంలో ప్రజల నాలుకలపై ఒకప్పుడు పెద్ద ఎత్తున కదలాడిన పేరు కూడా కావడంతో ఆ పేరునే ఆమె ఓన్ చేసుకునే అవకాశం కనిపిస్తోంది. ఈ విషయాన్ని నర్మగర్భంగా చెప్పుకొచ్చిన కవిత.. --పాత పేరు, కొత్త అజెండాతో ప్రజల ముందుకు వస్తా-- అని వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ పేరు ఫ్రీ అయిందని అన్నారు. ఈ పేరును ఇప్పుడు ఎవరైనా వాడుకోవచ్చని వ్యాఖ్యానించారు. అయితే.. తాను తీసుకుంటున్నట్టుగా ఆమె స్పష్టం చేయలేదు. ఇదిలావుంటే.. ఆచార్య జయశంకర్ సిద్ధాంతాల ప్రకారమే తమ పార్టీ నడుస్తుందని కవిత వెల్లడించారు. తాము ఏ బీహార్‌కు చెందిన వ్యక్తుల సలహాలను తీసుకునేది లేదన్నారు. సో.. దీనిని బట్టి కవిత పార్టీ -టీఆర్ ఎస్- అయ్యే అవకాశం ఉందన్న చర్చకు తెరలేచింది.

# అమరావతి అసలు చాలెంజ్ మొదలు

**విజయవాడ, ఏప్రిల్ 4, పెన్ పవర్:**
అమరావతి రాజధాని అంశంలో ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకువచ్చాయి. పార్లమెంట్‌లో బిల్లు ఆమోదం పొందడంతో ఈ రాజధానికి చట్టబద్ధత లభించిందనే భావన బలపడింది. దీంతో ఇప్పటివరకు ఉన్న అనుమానాలు, సందేహాలు చాలా వరకు తొలగిపోయాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పినట్లు అమరావతిని ఇక ఎవ్వరూ మార్చలేరనే నమ్మకం ప్రజల్లో పెరుగుతోంది. భవిష్యత్తులో ఏ ప్రభుత్వం వచ్చినా ఈ నిర్ణయాన్ని మార్చడం సులభం కాదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఇప్పటి నుంచి అసలు సవాలు అభివృద్ధి దిశగా ఉంటుంది. కూటమి ప్రభుత్వం మీద భారీ బాధ్యత ఉంది. అమరావతి కోసం ఇప్పటికే వేలాది ఎకరాలు సేకరించబడ్డాయి. ఇప్పుడు ఆ భూముల్లో ప్రణాళికాబద్ధంగా నిర్మాణాలు చేపట్టాలి. ప్రభుత్వ పరంగా సచివాలయం , అసెంబ్లీ, హైకోర్టు భవనాలతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలకు నివాస సముదాయాలు నిర్మించాల్సి ఉంది. ఇవి ప్రారంభమైతే పరిపాలన క్రమంగా అమరావతికి మారే అవకాశం ఉంటుంది.అయితే అభివృద్ధి పూర్తిగా ప్రభుత్వంతోనే సాధ్యం కాదు. ప్రైవేట్ రంగం కూడా కీలక పాత్ర పోషించాలి. వారికి కేటాయించిన భూముల్లో వేగంగా నిర్మాణాలు జరిగితేనే నగరానికి నిజమైన రూపం వస్తుంది. వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, పరిశ్రమలు ఏర్పడితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. ఈ విధంగా జనసంచారం పెరిగితే అమరావతి ఒక జీవంతో నిండిన నగరంగా మారుతుంది.ఒక నగరం ఎదగాలంటే ఫ్లోటింగ్ పాపులేషన్ ( చాలా ముఖ్యం. ఉద్యోగాలు, వ్యాపార అవకాశాలు, విద్యా సౌకర్యాలు ఉన్నచోటే ప్రజలు చేరతారు. అందుకే పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, విశ్వవిద్యాలయాలు వంటి సంస్థలను ఆకర్షించడం అవసరం. ఇది ఒక్కరోజులో జరిగే పని కాదు. దీర్ఘకాలిక ప్రణాళికతో



క్రమంగా ముందుకు వెళ్లాలి. పాలకుల చిత్తశుద్ధి, పట్టుదల ఈ విషయంలో చాలా కీలకం.రైతులకు ఇచ్చే రీటర్న్ ప్లాట్లు కూడా అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. వారు తమ భూముల్లో నిర్మాణాలు ప్రారంభిస్తే ప్రాంతంలో చురుకుదనం పెరుగుతుంది. అలాగే అధికారులు, ఉద్యోగులు అక్కడే నివసించేలా ప్రోత్సహిస్తే నగరానికి కొత్త ఉత్సాహం వస్తుంది. ప్రభుత్వం సరైన ప్రోత్సాహాలు, సౌకర్యాలు అందిస్తే ఈ ప్రక్రియ వేగవంతమవుతుంది.రాజకీయంగా చూస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తమ అభిప్రాయాన్ని ఇప్పటికే వెల్లడించింది. అమరావతికి వ్యతిరేకం కాదని చెబుతూ, అభివృద్ధి ఖర్చులపై సందేహాలు వ్యక్తం చేసింది. అయితే ఈ అంశంపై ప్రజలు ఇప్పటికే 2024 ఎన్నికల్లో తీర్పు ఇచ్చారు. భవిష్యత్తులో వారి అభిప్రాయం ఎలా ఉంటుందో చూడాల్సి ఉంది.ఇప్పుడు అందరి దృష్టి కూటమి ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపైనే ఉంది. అమరావతిని విజయవంతంగా అభివృద్ధి చేస్తే చంద్రబాబు నాయుడు చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించే అవకాశం ఉంది.

ఈ అవకాశం ప్రతి నాయకుడికి రాదు. అందుకే ఈ బాధ్యతను ఎలా నిర్వర్తిస్తారన్నది కీలకం. మొత్తంగా చూస్తే అమరావతి భవిష్యత్తు ఇప్పుడు కార్యాచరణపై ఆధారపడి ఉంది. సరైన దిశలో అడుగులు వేస్తే ఇది దేశంలోనే ఒక మోడల్ క్యాపిటల్‌గా నిలవొచ్చు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడు ఈ అభివృద్ధిని ఆసక్తిగా గమనిస్తున్నాడనే విషయం గుర్తుంచుకోవాలి.

# సెల్ఫ్ గోల్ చేసుకుంటున్న జగన్

**విజయవాడ, ఏప్రిల్ 4, పెన్ పవర్:**
ప్రస్తుతం రాజకీయంగా ఆత్మరక్షణలో పడటమే కాకుండా వరుస తప్పిదాలతో సెల్ఫ్ గోల్స్ వేసుకుంటోంది. అమరావతి రాజధాని అంశం మొదలుకొని తాజా మత మార్పిడి వ్యవహారాల వరకు ప్రతి నిర్ణయం పార్టీ ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. క్షేత్రస్థాయిలో ఉన్న కార్యకర్తలు సైతం నాయకత్వ ధోరణి చూసి అయోమయానికి గురవుతున్నారు.రాజధాని అమరావతికి పార్లమెంట్ సాక్షిగా చట్టబద్ధత లభిస్తున్న తరుణంలో వైసీపీ అనుసరించిన తీరు ఆ పార్టీకి తీరని నష్టం చేకూర్చింది. ఒకవైపు వికేంద్రీకరణ అంటూనే, మరోవైపు రాజ్యాంగబద్ధంగా జరుగుతున్న ప్రక్రియను అడ్డుకోలేక సభ నుంచి వాకౌట్ చేయడం ద్వారా ఓటమిని అంగీకరించినట్లయింది. ఈ పరిణామం ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లోనూ పార్టీ పట్ల నమ్మకాన్ని తగ్గించింది. రాజధాని విషయంలో స్పష్టమైన వైఖరి లేకపోవడం వల్ల అటు ప్రజలు, ఇటు క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతిలో ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి మార్చిన ఉదంతం రాజకీయంగా పెను దుమారం రేపుతోంది. హిందూ ఓటు బ్యాంకును ఆకట్టుకోవాలనే తాపత్రయంతో చేసిన ఈ పని వికటించేలా కనిపిస్తోంది. నిజానికి రాష్ట్రంలో క్రైస్తవ మతంలోకి మారిన వారిని తిరిగి హిందూత్వంలోకి తీసుకురావాలనే డిమాండ్లు ఎక్కువగా ఉన్నాయి. కానీ వాటిని పట్టించుకోకుండా, ఎప్పుడూ వివాదాలకు దూరంగా ఉండే ముస్లింలను మత మార్పిడి అంశంలోకి లాగడం చర్చనీయాంశమైంది.వైసీపీ ఆవిర్భావం నుండి ముస్లింలు ఆ పార్టీకి బలమైన అండగా నిలుస్తూ వచ్చారు. అయితే ఇప్పుడు భూమన కరుణాకర్ రెడ్డి నేరుగా ఒక ముస్లిం కుటుంబాన్ని మతం మార్చి దానిని గొప్పగా ప్రచారం చేసుకోవడం ఆ వర్గంలో ఆగ్రహాన్ని కలిగిస్తోంది. మైనారిటీల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్న ఈ చర్య వల్ల




రాబోయే రోజుల్లో ఆ ఓటు బ్యాంకు పార్టీకి దూరం అయ్యే ప్రమాదం ఉంది. సొంత పార్టీ నేతలే ఈ వ్యవహారంపై లోలోపల మదనపడుతున్నారు.పార్టీ తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల క్షేత్రస్థాయిలో సమాధానం చెప్పుకోలేక వైసీపీ కార్యకర్తలు సతమతమవుతున్నారు. ఒక సమస్యను పరిష్కరించబోయి మరో కొత్త సమస్యను సృష్టించుకోవడం నాయకత్వ లోపంగా కనిపిస్తోంది. హిందూత్వ కార్డు వాడాలా లేక మైనారిటీలను కాపాడుకోవాలా అనే సందిగ్ధంలో పార్టీ కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి గందరగోళ పరిస్థితుల వల్ల పార్టీ కేడర్ మానసికంగా కుంగిపోతోంది. రాజకీయాల్లో ఏ నిర్ణయమైనా ఆచితూచి తీసుకోవాలి. కానీ వైసీపీ మాత్రం వరుసగా వివాదాస్పద అంశాలను నెత్తిన వేసుకుంటోంది. అమరావతి విషయంలో ప్రజల నాడిని పట్టుకోలేకపోవడం, మతపరమైన అంశాల్లో అనవసర జోక్యం చేసుకోవడం వల్ల పార్టీ పునాదులు కదులుతున్నాయి. తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే రాజకీయంగా కోలుకోలేని దెబ్బ తగిలే అవకాశం ఉంది.

# ఎట్టకేలకు తీరిన సిక్కోలు వాసుల కల

**శ్రీకాకుళం ఏప్రిల్ 4, పెన్ పవర్:**
శ్రీకాకుళం జిల్లావాసుల చిరకాల కోరిక నెరవేరింది. శ్రీకాకుళం జిల్లాలోని పలాస ఇచ్ఛాపురం సెక్షన్‌లోని ఏడు రైల్వే స్టేషన్‌లను..ఈస్ట్ కోస్ట్ రైల్వే పరిధిలోని కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లోని విశాఖపట్నం డివిజన్‌కు మార్చారు. ఈ విషయాన్ని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఎన్నో ఏళ్ల కోరిక నెరవేరిందని ఆనందం వ్యక్తం చేశారు.విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధికి సంబంధించి మరో కీలక ముందడుగు పడింది. ఒడిశాలోని ఖుర్దా డివిజన్‌లో ఉన్న పలాస-ఇచ్ఛాపురం సెక్షన్ తాజాగా విశాఖ డివిజన్ పరిధిలోకి మార్చేశారు. ఈ మేరకు రైల్వే బోర్డు నిర్ణయం తీసుకోగా.. దక్షిణ కోస్తా, తూర్పు కోస్తా జోన్ జనరల్ మేనేజర్లకు ఉత్తర్వులు అందాయి. దీనిపై కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు కీలక ప్రకటన చేశారు.. ఏడు రైల్వే స్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి వచ్చినట్లు తెలిపారు.శ్రీకాకుళం జిల్లాలోని పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను.. ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు. 2019లో దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రకటించినప్పటి నుంచి తాను ఈ డిమాండ్‌ను ముందుకు తీసుకెళ్లానని.. ఎట్టకేలకు ఏడు రైల్వేస్టేషన్‌లు విశాఖపట్నం డివిజన్‌లోకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఇది శ్రీకాకుళం ప్రజల చిరకాల కోరికని.. మొత్తానికి నెరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు.ఈస్ట్ కోస్ట్ రైల్వే కుర్దా రోడ్ డివిజన్ నుంచి దక్షిణ కోస్తా రైల్వే జోన్ విశాఖపట్నం డివిజన్‌కు మార్చిన ఆ 7 రైల్వే స్టేషన్‌లు ఇలా ఉన్నాయి. పలాస, సుమ్మా దేవి, మందస రోడ్, బారువ, సోంపేట, జాడుపూడి, ఇచ్ఛాపురం స్టేషన్లను.. దక్షిణ కోస్తా రైల్వే జోన్ పరిధిలోకి రావడం ద్వారా పరిపాలనా సామర్థ్యం పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు శ్రీకాకుళం ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.మరోవైపు ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో వంశధార నదిపై నేరడి బ్యారేజి నిర్మాణంకు అనుకూలంగా ట్రిబ్యునల్ తీర్పు ఇవ్వడం.. అందుకు అనుగుణంగా కేంద్ర జలశక్తి శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు. రెండు రాష్ట్రాల మధ్య సున్నితమైన అంశంపై ఈ సమస్య పరిష్కారం కోసం ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో, కేంద్ర మంత్రులతో సమస్యను చర్చిస్తూ.. చివరికి పరిష్కారం సాధించుకున్నామన్నారు. నేరడి బ్యారేజి నిర్మాణంతో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా మరింత సస్యశ్యామలం అవుతుందని విశ్వసిస్తున్నానని.. ఈ విజయంలో తోడ్పాటు అందించిన కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ పోరాటానికి సరైన కార్యాచరణతో పరిష్కారం దిశగా నడిపించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి శ్రీకాకుళం రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

**అద్దె కార్యాలయం రెడీ**

విశాఖ రైల్వే జోన్ పరిధిలో మార్పులు చేసింది. గత కొంతకాలంగా వస్తున్న డిమాండ్లకు అనుగుణంగా నిర్ణయం వెల్లడించింది. శ్రీకాకుళం జిల్లా పలాస- ఇచ్ఛాపురం మధ్య ఏడూ రైల్వే స్టేషన్లను విశాఖ రైల్వే జోన్ లో చేర్చింది. కొత్తగా ఏర్పడిన విశాఖ డివిజన్లో సైతం కలిపింది. ఈ నిర్ణయంతో ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. ఇచ్ఛాపురం నుంచి పలాస మధ్య ఉన్న 7 రైల్వే స్టేషన్లు ఇకనుంచి సౌత్ కోస్టల్ రైల్వే జోన్ పరిధిలోకి రానున్నాయి.. మొన్ననే విశాఖ రైల్వే జోన్ తో పాటు విశాఖ డివిజన్ ఏర్పాటు చేసింది రైల్వే శాఖ. ఈస్ట్ కోస్ట్ పరిధిలో ఉన్న చాలా స్టేషనులను విశాఖ జోన్ లో చేర్చింది. కానీ పలాస నుంచి ఇచ్ఛాపురం వరకు ఉన్న 7 రైల్వే స్టేషన్లను ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లోనే ఉంచేసింది.మరోవైపు విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే డివిజన్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అయితే శాశ్వత భవన నిర్మాణ పనులు

కొనసాగుతున్నాయి. మరోవైపు ఓ ప్రైవేటు భవనంలో కార్యాలయానికి సంబంధించి కార్యకలాపాలు మొదలు పెట్టాలని నిర్ణయించుకుంది రైల్వే శాఖ. విశాఖ కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ను నాలుగు డివిజన్ల తో ఏర్పాటు చేశారు. విజయవాడ, గుంటూరు, గుంతకల్, విశాఖ డివిజన్లుగా విభజించారు. ఎప్పటినుంచో ఉన్న వాల్తేరు డివిజన్ ను రెండుగా విభజించారు. ఒక భాగాన్ని విశాఖ డివిజన్ గా చేశారు. మరో భాగాన్ని ఒడిస్సాలోని రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ రైల్వే డివిజన్ పరిధిలోకి శ్రీకాకుళం జిల్లాలో

# డేంజర్ లో డ్యామ్

**కర్నూలు, ఏప్రిల్ 4, పెన్ పవర్:** శ్రీశైలం డ్యామ్‌ను సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (సీడీఎస్‌ఏ) టీమ్ పరిశీలించింది. శ్రీశైలం జలాశయం వ్యూ పాయింట్ వద్ద అధికారులతో సమావేశం నిర్వహించారు. శ్రీశైలం డ్యామ్ గ్యాలరీ, క్రస్ట్ గేట్లను, ప్లంజిపూల్ పరిశీలించారు. ప్లంజ్‌పూల్‌తో ఆనకట్టకు నష్టం లేదని సీడీఎస్‌ఏ ఛైర్మన్ డీకే శర్మ తెలిపారు. ఎలాంటి అత్యవసరమైన చర్యలు అవసరం లేదని నిపుణుల టీమ్ తమకు తెలిపినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.శ్రీశైలం జలాశయానికి ప్లంజ్‌పూల్‌తో ఎలాంటి నష్టం లేదని సీడీఎస్‌ఏ (సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ) ఛైర్మన్ డీకే శర్మ తెలిపారు. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముందు జాగ్రత్తగా రెండు వైపులా గోడలు నిర్మించాలని సూచించారు. చిన్నచిన్న మరమ్మతులు చేసుకుంటూ ప్లంజ్‌పూల్ పనులు చేసుకోవచ్చని సూచించారు. ఢిల్లీ నుంచి వచ్చిన డీకే శర్మ నేతృత్వంలోని సీడీఎస్‌ఏ టీమ్ శ్రీశైలం జలాశయాన్ని, గ్యాలరీ, క్రస్ట్‌గేట్లను పరిశీలించింది.. మార్పు, చేర్పులతో పాటుగా మరమ్మతులపై ఇరిగేషన్ అధికారులకు కొన్ని సూచనలు చేశారు. ఏపీ ప్రభుత్వానికి ప్రస్తుతం జలాశయం దగ్గర జరుగుతున్న పనులపై నివేదిక అందజేస్తామన్నారు.శ్రీశైలం డ్యామ్ దగ్గర ఏడేళ్ల కాలంలో ప్లంజ్‌పూల్‌లో లోతు పెరగలేదని జల వనరులశాఖ చీఫ్ ఇంజినీరు కబీర్ బాషా తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన టీమ్ జలాశయం దగ్గర ప్రస్తుతానికి ఎలాంటి అత్యవసర చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం డ్యామ్ దగ్గర అప్రోచ్ రోడ్డు, షార్ట్ క్రీటింగ్ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ పనుల కోసం ప్రభుత్వం మొత్తం రూ.30 కోట్లు మంజూరు చేసిందన్నారు.శ్రీశైలం ప్రాజెక్టు తెలుగు రాష్ట్రాలకు కీలకం.. సాగు, తాగునీరు అందించడంతో పాటుగా విద్యుత్ ఉత్పత్తి అవుతోంది. డ్యామ్ దగ్గర గేట్లు కింద అప్రాన్ దగ్గర ప్లంజ్‌పూల్ (భారీ గొయ్యి) ఏర్పడింది. గేట్లు ఎత్తి నీళ్లు విడుదల చేసిన సమయంలో.. ఎత్తైన ప్రదేశం నుంచి నీళ్లు కిందపడటంతో ఇలా పెద్ద గొయ్యి ఏర్పడింది. అలా వెంటనే అధికారులు స్పందించి ఈ ప్లంజ్‌పూల్ విస్తరించకుండా డ్యాం పునాదులకు రక్షణగా ప్రొటెక్టివ్ స్టీల్ సిలిండర్లు ఏర్పాటు చేశారు. 2009లో వరదలతో ఆ స్టీల్ సిలిండర్లు కొట్టుకుపోయాయి. ఆ తర్వాత చిన్న, చిన్న మరమ్మతులు మాత్రం చేయించారు. ఈ ప్లంజ్ పూల్ విషయంలో ఆందోళన వ్యక్తం కావడంతో ఢిల్లీలోని కేంద్ర జలవనరుల మంత్రిత్వ శాఖ అధ్యయనం చేసింది.. నిపుణుల కమిటీలను ఏర్పాటు చేసింది.. వారంతా ప్రాజెక్టును పరిశీలించారు. తాజాగా సీడీఎస్‌ఈ టీమ్ ప్రాజెక్టును పరిశీలించి పలు కీలక సూచనలు చేసింది.

# మంత్రలయానికి మంచి రోజులు

**కర్నూలు, ఏప్రిల్ 4, పెన్ పవర్:** కర్నూలు జిల్లా మంత్రాలయానికి బైపాస్ రోడ్డుకు సంబంధించి తొలి అడుగు పడింది. కొత్త బైపాస్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.59 కోట్లతో మంత్రాలయానికి బైపాస్‌ను రెండు లైన్లుగా నిర్మిస్తున్నారు. ఈ బైపాస్ అందుబాటులోకి వస్తే మంత్రాలయానికి ట్రాఫిక్ కష్టాలు తీరినట్లే. నిత్యం మంత్రాలయానికి భక్తులు తరలివస్తుంటారు.. ఈ క్రమంలో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ప్రభుత్వం బైపాస్ రోడ్డు కోసం నిధులు విడుదల చేసింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా హైవేలు, స్టేట్ హైవేలతో పాటుగా అవసరమైన చోట్ల రోడ్లను విస్తరిస్తున్నారు. అలాగే కొన్ని నగరాలకు, పట్టణాలకు బైపాస్ రోడ్లను నిర్మిస్తున్నారు. రాయలసీమలో కూడా రోడ్ల నిర్మాణంపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఇటీవల మంత్రాలయం బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదలైన సంగతి తెలిసిందే. అయితే తాజాగా మంత్రాలయం బైపాస్ నిర్మాణానికి తొలి అడుగు పడింది. మంత్రాలయం బైపాస్‌కు శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు స్థానిక నేతలతో కలిసి భూమిపూజ నిర్వహించారు. రూ.59 కోట్లతో నిర్మించే ఈ రెండు లైన్ల బైపాస్ నిర్మాణం పూర్తయితే మంత్రాలయానికి ట్రాఫిక్ చిక్కులు తొలగిపోతాయంటున్నారు.కర్నూలు జిల్లా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయంలో రాఘవేంద్ర స్వామి కొలువై ఉన్నారు. స్వామివారిని దర్శించుకోవడానికి నిత్యం దేశ, విదేశాల నుంచి భక్తులు తరలివస్తుంటారు. ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, సినీ, రాజకీయ, వ్యాపారంగాల నుంచి ప్రముఖులు వస్తుంటారు. వీరితో పాటుగా నిత్యం భక్తులు మంత్రాలయం వస్తుండటంతో వాహనాల రద్దీ కూడా పెరిగింది. మంత్రాలయం వచ్చే భక్తులకు తోడు స్థానికుల వాహనాలతో తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. 167వ నంబర్ జాతీయ రహదారి మంత్రాలయం మధ్య నుంచి వెళుతుండంతో ట్రాఫిక్ రద్దీ కనిపిస్తోంది.. భక్తులు కూడా ఇబ్బందిపడుతున్నారు. ఈ క్రమంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడంపై శ్రీమఠం పీఠాధిపతి సుబుదేంద్ర తీర్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫోకస్ పెట్టారు.శ్రీమఠం పీఠాధిపతి, ప్రజా ప్రతినిధులు మంత్రాలయానికి బైపాస్ రోడ్డు కావాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. బైపాస్ రోడ్డు నిర్మిస్తే ట్రాఫిక్ సమస్యల నుంచి రిలీఫ్ దక్కుతుందని వివరించారు. ఈ మేరకు కల్లుదేవకుంట– చెట్నేపల్లి మధ్య 4 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు నిర్మాణానికి గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. బైపాస్ నిర్మించేందుకు మొత్తం రూ.59 కోట్లతో నిధులు కూడా విడుదల కాగా.. బైపాస్ కోసం భూమిని సేకరించి భూమిపూజ చేశారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పిస్తూ గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి దిశగా తీసుకెళ్లడమే లక్ష్యమన్నారు మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జ్ రాఘవేంద్ర రెడ్డి. మంత్రాలయం క్షేత్ర అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించిందన్నారు.

# తెగేవరకు లాగుతున్న అరవ

**కడప, ఏప్రిల్ 4, పెన్ పవర్:** జనసేన అంటేనే ఒక భరోసా.. ఒక ప్రశ్న!. సమాజంలోని అబలలు, ఆర్తుల పక్షాన పోరాడతామని ప్రతిన బూనిన పార్టీ. అందుకే.. అనంతపురం నుంచి అనకాపల్లి వరకు జనసేనపై ప్రజలకు గట్టి నమ్మకం.. పవన్ వస్తున్నాడంటే.. తమ సమస్యలు పరిష్కారం అవుతాయని భావించే వారు లక్షల్లో ఉన్నారు. అలాంటి ఇమేజ్ సంపాయించుకున్న జనసేనాని, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్.. కొందరు చేస్తున్న పనుల కారణంగా.. పరువు పోగొట్టుకునే పరిస్థితి వస్తోందని..ఆయన అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఓ ఉద్యోగినిని లోబరుచుకుని.. ఐదు సార్లు అబార్షన్ చేయించారన్న ఆరోపణలు ఉన్నాయి. స్వయంగా బాధితురాలే.. మీడియాముందుకువ చ్చి విషయం చెప్పింది. దీనిపై జనసేన అధినేత విచారణ కమిటీ వేశారు. కానీ.. ఏం తేల్చారో.. ఇప్పటికీ తెలియదు. పోనీ.. అది అరవ శ్రీధర్ వ్యక్తిగత వ్యవహారమని పేర్కొన్నా.. మరి ఆయన ఎమ్మెల్యేగా కొనసాగుతున్న నేపథ్యంలో మరింత బాధ్యతగా ఉండాలనైనా సూచించాలి. చిలికి చిలికి గాలివానగా మారినట్టు.. తాజాగా బాధితురాలిని.. నడిరోడ్డుపై.. అరవ శ్రీధర్ సమక్షంలోనే.. ఆయన ప్రధాన అనుచరుడు తాతంశెట్టి నాగేంద్ర.. పోలీసుల నుంచి లాఠీని లాక్కు ని మరీ చితకబాదడం.. బాధితురాలి వ్యక్తిగత వ్యవహారం అనాలా.. లేక.. అరవ శ్రీధర్ వ్యక్తిగత వ్యవహారం అనాలా? అనేది ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ఎదురవుతున్న సమస్య. పూలు కొన్నుకు నేందుకు వచ్చిన బాధితురాలిని గమనించిన ఎమ్మెల్యే వర్గం.. ఆమెను ఉరికించి ఉరికించి చితక్కొట్టడం .. సంచలనంగా మారింది.అక్కడే ఉన్న పోలీసులు(తమ చేతిలో లాఠీని లాక్కున్నా చోద్యం చూశారు)కానీ.. కారులో కూర్చుకున్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌కానీ.. ఈ దారుణాన్ని ఆపలేదు. ఇదేసమయంలో బాధితురాలి లాయర్‌ను కూడా చితక్కొట్టి .. ఊరి నుంచి పొమ్మన్నారు. అయితే.. వాస్తవానికి ఈ సమస్య అరవ శ్రీధర్ వ్యక్తిగత మని అనుకున్నా.. అంతిమంగా పార్టీపైనే మచ్చలు , మరకలు పడుతున్నాయి. ఇకనైనా ఈ ఎపిసోడ్‌కు ముగింపు పలకకపోతే.. అది జనసేననై వ్యతిరేక ప్రచారాన్ని తీసుకువస్తుంది.. పార్టీ పరువుకు కూడా భంగం కలిగిస్తుందనడంలో సందేహం లేదని అంటున్నారు పరిశీలకులు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001
and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్.. కేంద్రం కీలక నిర్ణయం, నెక్స్ట్ అదేనా!



**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖ కేంద్రంగా రైల్వేశాఖ ప్రకటించిన సౌత్ కోస్ట్ రైల్వే జోన్ కార్యాకలాపాలు ప్రారంభానికి రంగం సిద్ధమవుతోంది. విశాఖ, విజయవాడ, గుంతకల్లు డివిజన్లను కలిపి సౌత్ కోస్ట్ రైల్వే జోన్ గా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఏపీ మొత్తం ఒకే జోన్ కింద ఉండాలనే రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తితో ఒడిశాలోని ఖుర్దా రోడ్ డివిజన్ లో ఉన్న ఏడు స్టేషన్లను విశాఖ డివిజన్ కు బదిలీ చేస్తూ తాజాగా రైల్వేశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. దీంతో ఉత్తరాంధ్రలోని పలాస నుంచి ఇచ్ఛాపురం రైల్వేస్టేషన్లు ఇకపై విశాఖ రైల్వే జోన్ కిందకు తెస్తూ రైల్వేశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.విశాఖ జోన్ విషయంలో రైల్వేశాఖ జారీ చేసిన తాజా ఉత్తర్వులు కీలకంగా చెబుతున్నారు. వాస్తవానికి ఈ నెలలోనే విశాఖ జోన్ కార్యకలాపాలు ప్రారంభం కావాల్సివుంది. కానీ, పరిపాలన భవనాల నిర్మాణం పూర్తికాకపోవడం, సిబ్బంది సర్దుబాటు పూర్తికాకపోవడం వల్ల జోన్ కార్యకలాపాలు ఆలస్యమవుతున్నాయని అంటున్నారు. ఈ పరిస్థితుల్లో జోన్ విషయంలో నెలకొన్న స్తబ్దతను తొలగిస్తూ రైల్వే శాఖ జారీ చేసిన తాజా ఉత్తర్వులు మళ్లీ కదలిక తీసుకువచ్చినట్లు వ్యాఖ్యానిస్తున్నారు.ఇక విశాఖ జోన్ ప్రధాన కార్యాలయ భవన నిర్మాణానికి రైల్వేశాఖ సుమారు రూ. 106 కోట్లు కేటాయించింది. ఈ డబ్బుతో నగరం శివార్లలోని ముడసరలోవలో జోన్ భవనాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అయితే వీటి నిర్మాణం పూర్తిచేసి జోన్ కార్యకలాపాలు మొదలుపెట్టాలని ప్రభుత్వం తొలుత భావించినా, నిర్మాణ పనులలో జాప్యం జరుగుతుండటం వల్ల శాశ్వత భవనం పూర్తయ్యేలోపు విశాఖలోని 'ది డెక్' భవనం నుంచి తాత్కాలికంగా కార్యకలాపాలు సాగించేందుకు ఏర్పాట్లు చేసేందుకు రైల్వే ముందుకొచ్చింది.అంతేకాకుండా సుమారు 17 వేల మంది సిబ్బందిని ఈ కొత్త జోన్‌కు కేటాయించే ప్రక్రియను రైల్వే సీనియర్ అధికారుల నియామకాలు తుది దశకు తీసుకువచ్చారని చెబుతున్నారు. దీంతో విజయవాడ, గుంటూరు, గుంతకల్, విశాఖ డివిజన్లతో కూడిన 'సౌత్ కోస్ట్ రైల్వే' దక్షిణ భారత దేశంలోనే అత్యంత కీలకమైన జోన్‌గా అవతరించబోతోందని విశ్లేషిస్తున్నారు. సరుకు రవాణాలో విశాఖ, గంగవరం పోర్టుల అనుసంధానం వల్ల జోన్ ఆదాయాన్ని భారీగా పెంచనుందని చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో మైలురాయిగా నిలవనున్న విశాఖ రైల్వే జోన్ ఎప్పుడెప్పుడు ప్రారంభమవుతుందా? అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## డిజిటల్ మాయాజాలం: టీనేజర్లనే లక్ష్యంగా చేసుకుంటున్న అడల్ట్ కంటెంట్ క్రియేటర్లు!



**హైదరాబాద్ పెన్ పవర్:** నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా అనేది ఒక శక్తివంతమైన సాధనంగా మారింది. అయితే నాణేనికి ఉన్న రెండో పార్శ్వంలా ఇందులో పొంచి ఉన్న ప్రమాదాలు కూడా అదే స్థాయిలో పెరుగుతున్నాయి. తాజాగా విడుదలైన ఒక నివేదిక సృష్టికర్తల ప్రపంచంలో ఒక ఆందోళనకరమైన ధోరణిని బయటపెట్టింది. పెద్దల కోసం ఉద్దేశించిన అశ్లీల కంటెంట్‌ను రూపొందించే కొంతమంది క్రియేటర్లు.. ఇప్పుడు తమ పంథాను మార్చుకుని టీనేజ్ ప్రేక్షకులను ఆకర్షించేలా తమ ఆన్‌లైన్ ప్రొఫైల్స్‌ను తీర్చిదిద్దుకుంటున్నారు. ఇది డిజిటల్ భద్రత, సామాజిక బాధ్యతపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతోంది.

**ద్వంద్వ వ్యక్తిత్వం వెనుక దాగి ఉన్న కుట్ర**

సాధారణంగా సబ్‌స్క్రిప్షన్ ఆధారిత ప్లాట్‌ఫామ్‌లలో ఉదాహరణకు ఓన్లీ ఫ్యాన్స్ వంటివి అశ్లీల కంటెంట్‌ను విక్రయించే క్రియేటర్లు.. ఇప్పుడు టిక్ టాక్ , ఇన్ స్టాగ్రామ్ వంటి వేదికలపై అత్యంత సాధారణమైన కంటెంట్‌తో కనిపిస్తున్నారు. వీరు పోస్ట్ చేసే వీడియోలు ప్రధానంగా లైఫ్‌స్టైల్ వ్లాగ్స్, ఫ్యాషన్, మేకప్ టిప్స్, రోజువారీ జీవనశైలి వీడియోలు ఉంటాయి. పైకి చూస్తే ఇవి చాలా నిరాపరాధంగా, ఆకర్షణీయంగా కనిపిస్తాయి. కానీ ఈ వీడియోల అసలు ఉద్దేశ్యం టీనేజర్ల దృష్టిని ఆకర్షించి వారిని తమ ప్రొఫైల్స్ వైపు మళ్లించుకోవడం. ఒకసారి టీనేజర్లు ఈ క్రియేటర్లను అనుసరించడం మొదలుపెడితే పరోక్షంగా వారి అసలు కంటెంట్ వైపు వెళ్ళే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**ఆల్గోరిథమ్స్.. ముప్పును పెంచుతున్న సాంకేతికత**

ఈ సమస్య ఇంత వేగంగా విస్తరించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ఆల్గోరిథమ్స్ కూడా ఒక కారణం. ఈ ఆల్గోరిథమ్స్ కేవలం ఎంగేజ్‌మెంట్ ఆధారంగానే పనిచేస్తాయి. అంటే ఒక వీడియోను ఎంతమంది చూస్తున్నారు.. ఎన్ని లైక్స్ వస్తున్నాయి అనేదే ప్రామాణికంగా తీసుకుంటాయి తప్ప ఆ వీడియో వెనుక ఉన్న క్రియేటర్ నేపథ్యం ఏమిటి లేదా దాని వెనుక ఉన్న ఉద్దేశ్యం ఏమిటి అనేది విశ్లేషించవు. ఫలితంగా టీనేజర్ల ఫీడ్స్‌లోకి ఈ తరహా కంటెంట్ సులభంగా చేరిపోతోంది. "కంటెంట్ వెనుక ఉన్న సందర్భాన్ని గుర్తించడంలో ఆల్గోరిథమ్స్ విఫలమవుతున్నాయి. ఇది పిల్లల మానసిక వికాసంపై భద్రతపై ప్రతికూల ప్రభావం చూపుతుంది." అని డిజిటల్ సెక్యూరిటీ నిపుణులు భావిస్తున్నారు.

**ఎదురయ్యే ప్రమాదాలు.. నిపుణుల సూచనలు**

ఈ 'సాఫ్ట్ మార్కెటింగ్' విధానం వల్ల టీనేజర్లు తమకు తెలియకుండానే తప్పుడు దారిలోకి వెళ్లే ప్రమాదం ఉంది. ఒక క్రియేటర్ అసలు నేపథ్యం తెలియకుండా వారిని రోల్ మోడల్స్‌గా భావించడం వల్ల భవిష్యత్తులో నైతిక విలువలు దెబ్బతినవచ్చు. ఈ సవాలును ఎదుర్కోవడానికి నిపుణులు కొన్ని కీలక సూచనలు చేస్తున్నారు. క్రియేటర్లు తమ కంటెంట్ స్వభావాన్ని స్పష్టంగా వెల్లడించేలా నిబంధనలు ఉండాలి. అడల్ట్ కంటెంట్ ప్లాట్‌ఫామ్‌లలో ఖాతా ఉన్న వ్యక్తులు సాధారణ ప్లాట్‌ఫామ్‌లలో టీనేజర్లను లక్ష్యంగా చేసుకోకుండా ఏఐ ఆధారిత పర్యవేక్షణ పెంచాలి. తల్లిదండ్రులు తమ పిల్లలు సోషల్ మీడియాలో ఎవరిని అనుసరిస్తున్నారు, ఎలాంటి కంటెంట్ చూస్తున్నారు అనే అంశంపై నిరంతరం నిఘా ఉంచాలి. లాభాల కంటే వినియోగదారుల.. ముఖ్యంగా మైనర్ల భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలి. క్రియేటర్ ఎకానమీ విస్తరిస్తున్న కొద్దీ ఇలాంటి నైతిక సమస్యలు ఉత్పన్నం కావడం సహజం. అయితే స్వేచ్ఛ పేరుతో చిన్నారుల భవిష్యత్తును పణంగా పెట్టడం అంగీకరించదగ్గ విషయం కాదు. వినియోగదారుల భద్రతను కాపాడుతూ క్రియేటర్ల స్వేచ్ఛను సమతుల్యం చేయడం సోషల్ మీడియా దిగ్గజాల ముందున్న సవాల్. ఈ విషయాన్ని ఇప్పుడే అరికట్టకపోతే డిజిటల్ ప్రపంచంపై యూజర్లకు ఉన్న నమ్మకం దీర్ఘకాలంలో దెబ్బతినే ప్రమాదం ఉంది.

# బీసీల కోసం.. బోడే ధర్మ దీక్ష.. !

**హైదరాబాద్ పెన్ పవర్:** బీసీ సామాజిక వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ -ధర్మ దీక్ష-కు రెడీ అవుతున్నారు. ఈ నెల 11 నుంచి ఆయన ఆమరణ నిరాహార దీక్షకు రెడీ అవుతున్నట్టు పార్టీ వర్గాలు ప్రకటించాయి. గతంలో నిర్వహించిన "బీసీ సింహగర్జన" సభలో ఐదు కీలక డిమాండ్లను ఆయన ప్రస్తావించారు. అయితే.. వాటిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదని చెబుతున్న బోడే.. ఇప్పుడు ఏకంగా వాటి సాధన కోసం ధర్మ దీక్షకు రెడీ అయ్యారు. మంగళగిరిలోని బీసీవై పార్టీ కేంద్ర కార్యాలయం "పూలే-మండల్ భవన్" వేదికగా "బీసీ ధర్మ దీక్ష" పేరుతో ఈ ఆమరణ నిరాహార దీక్ష జరగనుంది. దశాబ్దాలుగా బీసీలు ఎదుర్కొంటున్న చారిత్రక అన్యాయానికి వ్యతిరేకంగా, వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రామచంద్ర ఈ దీక్షకు పూనుకొంటున్నారని బీసీవై పార్టీ పేర్కొంది. బీసీల సహనాన్ని పరీక్షించవద్దని, వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాల ని బీసీవై పార్టీ కోరింది. ఈ -ధర్మ దీక్ష-కు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీలు తరలి రావాలని పార్టీ పిలుపునిచ్చింది.

**ఐదు డిమాండ్లు ఇవే..**

1) బీసీ రక్షణ చట్టం: బీసీల సామాజిక భద్రత కోసం ప్రత్యేకంగా "బీసీ రక్షణ చట్టాన్ని" వెంటనే అమలు చేయాలి.

2) అమరావతిలో భూమి: రాజధాని అమరావతిలో బీసీల ఆత్మగౌరవ భవనాలు, ఇతర అవసరాల కోసం వెయ్యి ఎకరాలు కేటాయించాలి.

3) సమగ్ర కులగణన: రాష్ట్రంలో శాస్త్రీయ ప్రాతిపదికన సమగ్ర కులగణన చేపట్టి, బీసీల కచ్చితమైన జనాభా లెక్కలను తేల్చాలి. తద్వారా వారికి ప్రత్యేక సంక్షేమ ఫలాలు అందించాలి.



4) 44% రిజర్వేషన్లు: విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు వారి జనాభా దామాషా ప్రకారం 44 శాతం రిజర్వేషన్లు కల్పించాలి. జనాభాలో ఎక్కువగా ఉన్న బీసీలకు న్యాయం చేయాలి.

5) బీసీ కార్పొరేషన్లకు నిధులు: బీసీ కార్పొరేషన్లకు తక్షణమే నిధులు విడుదల చేసి, బీసీ యువతకు స్వయం ఉపాధి కల్పించాలి. తద్వారా బీసీ కుటుంబాలు.. తలెత్తుకుని జీవించే అవకాశం కల్పించాలి.

# ఆప్ Vs రాఘవ్ చద్దా.. ఎంతవరకు వెళ్తుంది?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)లో అత్యంత ప్రభావవంతమైన యువ నాయకుడిగా ఎదిగిన రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా వ్యవహారం జాతీయ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ అధిష్టానం ఆగ్రహానికి గురైన రాఘవ్ చద్దాను రాజ్యసభలో పార్టీ డిప్యూటీ లీడర్ పదవి నుంచి తొలగించారు. ఆ స్థానంలో పంజాబ్ ఎంపీ అశోక్ మిట్టల్ ను ఆప్ హైకమాండ్ నియమించింది. ఇక ఈ వ్యవహారంపై రాఘవ్ చద్దా ఘాటుగా స్పందించారు. అధిష్టానంతో మాటల యుద్ధానికి సిద్ధమైన రాఘవ్ చద్దా తన గళాన్ని అణచివేయగలరేమో కానీ, తనను ఓడించలేరంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశం అవుతున్నాయి. తనను ఓడించలేరంటూ ఎంపీ రాఘవ్ చద్దా చేసిన వ్యాఖ్యలపై ఆప్ తీవ్రంగా స్పందించింది. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడటానికి ఎంపీ రాఘవ్ చద్దా భయపడుతున్నారని ఆప్ వ్యాఖ్యానించింది. అయితే పార్లమెంటులో ప్రజాసమస్యలు లేవనెత్తడం నేరమా? దానివల్ల పార్టీకి ఏం నష్టమో అర్థం కావడం లేదు. నన్ను మాట్లాడనీయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారంటూ? ప్రశ్నిస్తూ రాఘవ్ చద్దా ఓ వీడియో విడుదల చేశారు. ఇది ఇప్పుడు ఢిల్లీ రాజకీయాల్లో హాట్ డిబేట్ కు తెరతీసింది. ఒకప్పుడు ఆప్ అధినేత కేజ్రీవాల్ కు అత్యంత సన్నిహితుడిగా రాఘవ్ చద్దా గుర్తింపు తెచ్చుకున్నారు. మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత నమ్మకస్తుడైన 'బ్లూ-ఐడ్ బాయ్'గా చద్దా గుర్తింపు పొందారు. 2012లో పార్టీ ఆవిర్భావం నుండి కేజ్రీవాల్‌తో కలిసి పనిచేశారు. పార్టీ మేనిఫెస్టో రూపకల్పనలో కీలక పాత్ర పోషించారు. 2022 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ సాధించిన చారిత్రాత్మక విజయానికి ఆయనే ప్రధాన వ్యూహకర్తగా వ్యవహరించారు. అతి పిన్న వయస్కుడైన రాజ్యసభ ఎంపీగా, జాతీయ స్థాయిలో పార్టీ వాణిని బలంగా వినిపించే జాతీయ ప్రతినిధిగా ఉండేవారు. ఇక విపక్షాల 'ఇండియా' (×చీణ×ూా) కూటమి చర్చల్లో కేజ్రీవాల్ పక్కన ఉండి సీట్ల సర్దుబాటు వంటి కీలక వ్యవహారాలను చక్కబెట్టారు.

పార్టీలో ఈ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న రాఘవ్ చద్దాను ఆకస్మికంగా పక్కన పెడుతూ కేజ్రీవాల్ తీసుకున్న నిర్ణయం హాట్ టాపిక్ అవుతోంది. రాఘవ్ చద్దాను అధిష్టానం దూరం పెట్టడానికి కొన్ని బలమైన కారణాలు ఉన్నాయని జరుగుతున్న ప్రచారం హీట్ పుట్టిస్తోంది. ఆయన బీజేపీకి దగ్గర అవుతున్నారనే అనుమానంతో ఆప్ అధిష్టానం ఎంపీ రాఘవ్ చద్దాను పక్కన పెడుతోందని వ్యాఖ్యానిస్తున్నారు. చద్దా బీజేపీలో చేరబోతున్నారనే ఊహాగానాలు ఇటీవల ఎక్కువగా వినిపిస్తున్నాయి. దీనికి అనుగుణంగా ముంబై ఎయిర్‌పోర్టులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సౌకర్యాలను రాఘవ్ చద్దా ప్రశంసించడం ఆప్ నాయకత్వంలో అనుమానాలను పెంచాయని అంటున్నారు. ఇదే సమయంలో పంజాబ్ ప్రభుత్వ వ్యవహారాల్లో ఆయన అతిగా జోక్యం చేసుకుంటున్నారని సీఎం భగవంత్ మాన్ వర్గం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. మరోవైపు పార్లమెంటులో పార్టీ నిర్ణయాలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని ఎంపీ రాఘవ్

చద్దాపై పార్టీ శ్రేణులు మండిపడుతున్నాయి. విపక్షాలు వాకౌట్ చేసినప్పుడు ఆయన పాల్గొనకపోవడం, పార్టీ ప్రాధాన్యం కాని అంశాలపై రాఘవ్ చద్దా మాట్లాడుతుండటం అధిష్టానానికి నచ్చలేదని అంటున్నారు. ఈ కారణంగానే రాజ్యసభలో డిప్యూటీ ఫ్లోర లీడర్ పదవి నుంచి తప్పించడంతోపాటు సభలో పార్టీ తరపున మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని రాజ్యసభ సెక్రటేరియట్ కు లేఖ రాయడం కలకలం రేపుతోంది. అయితే ఈ పరిణామాలను ఆప్ వ్యతిరేకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. పార్టీలో ఎదుగుతున్న యువ నాయకులను కేజ్రీవాల్ సహించలేకపోతున్నారని, గతంలో ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్ తరహాలోనే చద్దాను కూడా బయటకు పంపే ప్రయత్నం జరుగుతోందని విమర్శలు చేస్తున్నారు. కాగా, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు పక్కన లేని వ్యక్తికి ప్రాధాన్యత తగ్గించడం సహజమేనని ఆప్ మద్దతుదారులు వాదిస్తున్నారు.

ఈ పరిణామాల నేపథ్యంలో ఎంపీ రాఘవ్ చద్దా చేస్తున్న వ్యాఖ్యలు ఆసక్తి రేపుతున్నాయి. చద్దా త్వరలోనే బీజేపీలో చేరతారా? లేదా పార్టీలోనే ఉండి తిరుగుబాటు చేస్తారా? అన్న చర్చ ఎక్కువగా జరుగుతోంది. రాఘవ్ చద్దా వంటి నాయకుడిని దూరం చేసుకోవడం ఆమ్ ఆద్మీ పార్టీకి మంచిదా? కాదా? అన్న అంశంపైనా చర్చలు సాగుతున్నాయి. ముఖ్యంగా రాబోయే పంజాబ్ ఎన్నికలలో ఈ ఉదంతం ఎటు దారితీస్తుందనేది ఉత్కంఠ రేపుతోంది.

# భారతీయుల ఇళ్లలోకి చొరబడి చంపేస్తాం.. పాక్ మంత్రి కారుకూతలు

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ - పాకిస్తాన్ దేశాల మధ్య సంబంధాలు మరోసారి అత్యంత క్లిష్ట దశకు చేరుకున్నాయి. గత కొంతకాలంగా స్తబ్దుగా ఉన్న సరిహద్దు రాజకీయాలు.. పాకిస్తాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో ఒక్కసారిగా వేడెక్కాయి. భవిష్యత్తులో యుద్ధం వస్తే భారతీయుల ఇళ్లలోకి చొరబడి దాడులు చేసి చంపేస్తామంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారడమే కాకుండా భారత సార్వభౌమాధికారాన్ని నేరుగా సవాలు చేసేలా ఉన్నాయి.

**ఖవాజా ఆసిఫ్ వివాదాస్పద వ్యాఖ్యలు..**

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఒక అంతర్జాతీయ వేదికపై ప్రసంగిస్తూ భారత వ్యతిరేక ప్రచారాన్ని తీవ్రతరం చేశారు. కేవలం దౌత్యపరమైన విమర్శలకు పరిమితం కాకుండా "యుద్ధం సంభవిస్తే భారత్ లోపలికి చొరబడి పౌరుల ఇళ్లపై దాడులు చేస్తాం" అని అనడం అత్యంత ప్రమాదకరమైన ధోరణిగా నిపుణులు భావిస్తున్నారు. సాధారణంగా బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్నవారు ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలకు దూరంగా ఉంటారు. కానీ పాకిస్తాన్ తన అంతర్గత రాజకీయ సంక్షోభాల నుండి ప్రజల దృష్టిని మళ్లించేందుకు మళ్ళీ 'భారత వ్యతిరేక' కార్డును వాడుతోందని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

**భారత ప్రభుత్వం కఠిన స్పందన**

ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అత్యంత తీవ్రంగా స్పందించారు. భారత్ ఎప్పుడూ శాంతినే కోరుకుంటుందని, అయితే పొరుగు దేశం తన పరిధి దాటి ప్రవర్తిస్తే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. "పాకిస్తాన్ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినా వారికి తగిన బుద్ధి చెప్పే సామర్థ్యం భారత సైన్యానికి ఉంది. అవసరమైతే సరిహద్దులు దాటి వెళ్లి శత్రువును మట్టుబెట్టడానికి మేము వెనుకాడం" అని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు పాకిస్తాన్‌కు స్పష్టమైన సంకేతాలను పంపాయి. భారత సైన్యం ఇప్పటికే సరిహద్దుల వద్ద తన నిఘాను పెంచిందని.. ఏదైనా



అవాంఛనీయ సంఘటన జరిగితే క్షణాల్లో స్పందించేలా సిద్ధంగా ఉందని రక్షణ వర్గాలు తెలిపాయి.

**'ఆపరేషన్ సిందూర్' ప్రభావం**

ఇటీవల భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' గురించి రక్షణ నిపుణులు ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ తన ఆధునిక యుద్ధ తంత్రాలను.. సైనిక శక్తిని ప్రపంచానికి చాటిచెప్పింది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద మూలాలను అణచివేయడంలో ఈ ఆపరేషన్ కీలక పాత్ర పోషించింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత పాకిస్తాన్ రక్షణ వ్యవస్థలో భయం నెలకొందని.. ఆ భయాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఖవాజా ఆసిఫ్ వంటి నేతలు ఇలాంటి ప్రగల్భాలు పలుకుతున్నారని భారత్ అభిప్రాయపడుతోంది.

**ప్రాంతీయ భద్రతపై ప్రభావం**

ప్రస్తుతం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో దక్షిణాసియాలో ఇలాంటి మాటల యుద్ధం జరగడం ఆందోళన కలిగించే అంశం. పాకిస్తాన్ ఆర్థికంగా కునారిల్లుతున్న తరుణంలో ఆ దేశ ప్రజల్లో పెరుగుతున్న అసహనాన్ని తగ్గించేందుకు భారత్‌తో యుద్ధ వాతావరణాన్ని సృష్టించడం పాక్ పాలకులకు అలవాటుగా మారింది. పాకిస్తాన్ నుంచి వస్తున్న ఈ రెచ్చగొట్టే వ్యాఖ్యలు కేవలం భారత్‌కే కాకుండా మొత్తం దక్షిణాసియా శాంతికి విఘాతం కలిగిస్తాయి. ఇలాంటి ఉద్రిక్తతలు పెరగడం వల్ల రెండు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలకు తావు లేకుండా పోతోంది. అంతర్జాతీయ సమాజం కూడా పాకిస్తాన్ వైఖరిని గమనించాలని.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఇటువంటి ప్రకటనలను ఖండించాలని భారత్ కోరుతోంది. ఏది ఏమైనప్పటికీ దేశ రక్షణ విషయంలో భారత్ తన "జీరో టాలరెన్స్" విధానాన్ని కొనసాగిస్తోంది. సరిహద్దుల్లో అప్రమత్తత పెరగడంతో పాటు శత్రువుకు దీటైన జవాబు ఇచ్చేందుకు భారత సైన్యం పూర్తి సన్నద్ధతతో ఉంది.

# ఐటీ రాయల్ లైఫ్ ఖతం: “మేమంతా బలిపశువులమే”
# అంటూ ఫేస్‌బుక్ ఇంజనీర్ సంచలన పోస్ట్




ఒకప్పుడు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అంటే సమాజంలో రాయల్ లైఫ్ అనే పేరు ఉండేది. ముఖ్యంగా మెటా, గూగుల్ వంటి సంస్థల్లో పనిచేయడం అంటే అదొక పెద్ద స్టేటస్ సింబల్. ఇప్పుడు సీన్ పూర్తిగా రివర్స్ అయింది. నేను సాఫ్ట్ వేర్, ఐటీ జాబ్ అని చెప్పుకుంటూ తిరిగే ప్రెస్టేజ్ రోజులు ప్రస్తుతం పూర్తిగా మారిపోయాయ్ అంటూ ఒక మెటా ఇంజనీర్ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ ఇప్పుడు ఐటీ వర్గాల్లో ప్రశ్నలు సంధిస్తోంది. ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియని భయం, తోటి ఉద్యోగులతోనే గొంతు కోసే పోటీ, ఏఐ రూపంలో పొంచి ఉన్న ముప్పు.. వెరసి ఐటీ ఉద్యోగుల జీవితం ఇప్పుడు ఒక అభద్రతా భావానికి కేంద్రంగా మారింది. బ్లైండ్ ఫోరమ్‌లో వైరల్ అయిన ఆ పోస్ట్ ప్రపంచ టెక్ రంగంలోని అసలు రంగును బయటపెట్టింది. “మేమంతా ఒకరితో ఒకరం పోటీ పడుతున్నాం.. కానీ ఏదో ఒక రోజు మా అందరినీ పంపించేస్తారని మాకు తెలుసు. ఇది జరుగుతుందా అన్నది ప్రశ్న కాదు, ఎప్పుడు జరుగుతుంది అన్నదే అసలు ప్రశ్న” అంటూ సదరు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ రాసిన మాటలు ఐటీ నిపుణుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తున్నాయి. ఒకప్పుడు ఫేస్‌బుక్ ఇంజనీర్ అని గర్వంగా చెప్పుకునే రోజులు పోయి.. ఇప్పుడు ఎప్పుడు లేఆఫ్ లెటర్ వస్తుందో అని వణికిపోయే రోజులు వచ్చాయి. భారీ జీతాలు ఉన్నా.. సౌత్ బే వంటి ఖరీదైన నగరాల్లో బతకడం ఇప్పుడు భారంగా మారుతోందని సదరు టెక్కీ పేర్కొన్నారు. అతని మాటలు వాస్తవానికి చాలా దగ్గరగా ఉండటంతో సోషల్ మీడియాలో దీనిపై తెగ చర్చ జరుగుతోంది.

లేఆఫ్స్ అనేవి ఇప్పుడు కేవలం మెటాకు మాత్రమే పరిమితం కాలేదు. దిగ్గజ సంస్థ ఒరాకిల్ ఇప్పటికే వేల సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తోంది. వాషింగ్టన్, సీటెల్ ప్రాంతాల్లోనే కాకుండా భారతదేశంలో కూడా దాదాపు 12వేల మందిపై వేటు వేసిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో మరో రౌండ్ లేఆఫ్స్ ఉంటాయన్న ప్రచారం ఉద్యోగులను నిద్రపోనివ్వడం లేదు. ఈ ఏడాది ఇప్పటికే 70కి పైగా టెక్ కంపెనీలు దాదాపు 40వేల మందిని ఇంటికి పంపించేశాయి. ఈ విధ్వంసానికి ప్రధాన కారణం ఏఐ అని స్పష్టమవుతోంది. కంపెనీలు తమ వనరులను మనుషుల నుంచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మౌలిక సదుపాయాల వైపు మళ్లిస్తుండటంతో సామాన్య ఉద్యోగి బలిపశువు అవుతున్నాడు మధ్యలో.ఈ అనిశ్చితి ఐటీ ఉద్యోగులపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని పెంచుతోంది. “ఐటీ రంగం ఇక చాలు.. ఈ అన్యాయమైన ప్రపంచం నాకు వద్దు” అంటూ సదరు మెటా ఇంజనీర్ చేసిన క్లోజింగ్ కామెంట్స్ టెక్ ప్రపంచంలో పెరుగుతున్న నిరాశకు అద్దం పడుతున్నాయి. ఏఐ విప్లవం ఒకవైపు కొత్త అవకాశాలను తెస్తున్నా.. మరోవైపు లక్షలాది మంది జీవితాలను చిందరవందర చేసేస్తోంది. కంపెనీలు లాభాల వేటలో మానవత్వాన్ని మర్చిపోయి చేస్తున్న ఈ రీస్ట్రక్చరింగ్ ప్రక్రియ ఐటీ రంగాన్ని ఒక చీకటి దిశగా నడిపిస్తోంది. ఇప్పుడు ఐటీ కొలువు అంటే భరోసా ఇచ్చే ఆయుధం కాదు.. ఎప్పుడు పేలుతుందో తెలియని టైమ్ బాంబ్ లా మారిపోయాయన్నది అందరూ ఒప్పుకోవాల్సిన వాస్తవంగా మారిపోయింది.

## ఇరాన్ యుద్ధంతో ట్రంప్ ఫ్యామిలీ బిజినెస్.. గల్ఫ్ దేశాలకు డ్రోన్ టెక్నాలజీ అమ్మకం



ఖతార్ నుంచి కువైట్ వరకు, సౌదీ అరేబియా నుంచి యూఏఈ వరకు ప్రస్తుతం ఇరాన్ యుద్ధంతో మిడిల్ ఈస్ట్ వణికిపోతోంది. ఇరాన్ దాడుల భయంతో గల్ఫ్ దేశాలు తలలు పట్టుకుంటుంటే.. సరిగ్గా ఇదే అదనుగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కుమారుడు ఈ పరిస్థితులను క్యాష్ చేసుకునేందుకు బిజినెస్ స్టార్ట్ చేశారు. యుద్ధం ఒకపక్క వినాశనాన్ని కలిగిస్తుంటే.. మరోపక్క అది ట్రంప్ వారసులకు మాత్రం భారీ లాభాలను తెచ్చిపెట్టే బంగారు బాతుగా మారింది. తాజాగా ఫ్లోరిడాకు చెందిన ‘పవర్‌అస్’ అనే డ్రోన్ స్టార్టప్‌లో ఎరిక్ ట్రంప్, డొనాల్డ్ ట్రంప్ జూనియర్‌లు చేరడం అంతర్జాతీయంగా పెద్ద చర్చకు తెరలేపింది.

నిజానికి మధ్యప్రాచ్యంలో ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికా, ఇజ్రాయెల్ దాడులే కారణం. కమాండర్ ఇన్ చీఫ్‌గా ట్రంప్ తీసుకున్న నిర్ణయాల వల్ల ఈ ప్రాంతంలో అలజడి మట్నదలవగా దాని నుంచి తన దేశాలను కాపాడుకోవడానికి గల్ఫ్ దేశాలు రక్షణ కవచాల కోసం వెతుకుతున్నాయి. ఈ క్లిష్ట సమయంలోనే ట్రంప్ కుమారులు తమ డ్రోన్ ఇంటర్‌సెప్టర్ టెక్నాలజీని గల్ఫ్ దేశాలకు అమ్ముకుని సొమ్ము చేసుకోవటానికి సిద్ధమయ్యారు. తాము ప్రాణాలను కాపాడే అద్భుతమైన సాంకేతికతను అందిస్తున్నాం అని కంపెనీ కో-ఫౌండర్ బ్రెట్ వెలికోవిచ్ చెబుతున్నప్పటికీ.. దీని వెనుక ఉన్న అసలు ఉద్దేశం రాజకీయ పరపతిని అడ్డం పెట్టుకుని లాభాలు గడించడమేనని విమర్శలు వినిపిస్తున్నాయి.రాజకీయ నైతికతను పక్కన పెట్టి, ఏకంగా అధ్యక్షుడు ట్రంప్ వారసులు యుద్ధం పేరుతో వ్యాపారం చేయడంపై అమెరికాలో నిరసనలు వ్యక్తమౌతున్నాయి. మాజీ వైట్ హౌస్ ఎథిక్స్ లాయర్ రిచర్డ్ పెయింటర్ ఈ వ్యవహారాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. అధ్యక్షుడికి నచ్చిన పనులు చేయించుకోవడానికి గల్ఫ్ దేశాలు ఆయన కుమారుల నుంచి ఆయుధాలు కొనాల్సిన ఒత్తిడికి లోనవుతాయని చెప్పారు. అంటే ఒక రకంగా కాంగ్రెస్ అనుమతి లేకుండా జరుగుతున్న యుద్ధం నుంచి ట్రంప్ ఫ్యామిలీ భారీగా సొమ్ము చేసుకుంటోందని రిచర్డ్ పెయింటర్ ఆరోపించారు.

పవర్‌అస్ డ్రోన్ స్టార్టప్ కంపెనీ సుమారు 1.1 బిలియన్ డాలర్ల పెంటగాన్ నిధులపై కూడా కన్నేసింది. చైనా డ్రోన్లపై నిషేధం విధించిన వేళ.. అమెరికా స్వదేశీ తయారీని ప్రోత్సహిస్తోంది. రియల్ ఎస్టేట్, క్రిప్టోకరెన్సీల నుంచి ఇప్పుడు ఏకంగా ఆయుధ తయారీ రంగంలోకి ట్రంప్ ఫ్యామిలీ అడుగుపెట్టడం వారి వ్యాపార సామ్రాజ్య విస్తరణలో ఒక వ్యూహాత్మక మార్పుగా కనిపిస్తోంది. పవర్‌అస్ కంపెనీ ఇప్పటికే 60 మిలియన్ డాలర్ల నిధులను సేకరించింది. నాస్డాక్ లిస్టెడ్ కంపెనీతో విలీనం ద్వారా పబ్లిక్‌లోకి వెళ్లేందుకు ప్లాన్ చేస్తోంది. దేశభక్తి, రక్షణ అనే ముసుగులో జరుగుతున్న ఈ భారీ వ్యాపార డీల్.. భవిష్యత్తులో అమెరికాలో మరిన్ని రాజకీయ వివాదాలకు కేంద్రబిందువు కానుందని నిపుణులు అంటున్నారు.

# ఇండియా ఎల్‌పీజీ దిగుమతులు 46 శాతం డౌన్



న్యూఢిల్లీ: లిక్విఫైడ్ పెట్రోలియం గ్యాస్ (ఎల్‌పీజీ) దిగుమతులు ఈ ఏడాది మార్చిలో భారీగా పడిపోయాయి. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరితో పోలిస్తే 46 శాతం తగ్గాయి. సరఫరా తగ్గడంతో గ్యాస్ కొరత నెలకొంది. మిడిల్ ఈస్ట్ సరఫరాదారుల నుంచి షిప్‌మెంట్లు గణనీయంగా తగ్గగా, మరోవైపు అమెరికా, ఇరాన్ ఈ లోటును కొంతవరకు భర్తీ చేశాయి. ఇండియా ఎల్‌పీజీ దిగుమతులు జనవరి, ఫిబ్రవరి నెలలతో పోలిస్తే మార్చిలో 46శాతం తగ్గి సుమారు 12.2 లక్షల టన్నులుగా నమోదయ్యాయి. అమెరికా భారత్‌కు అతి పెద్ద ఎల్‌పీజీ సరఫరాదారుగా అవతరించింది. ఇరాన్ దాదాపు ఏడేళ్ల తర్వాత షిప్‌మెంట్లను తిరిగి ప్రారంభించింది. “ప్రపంచ ఎల్‌పీజీ ఎగుమతుల్లో సుమారు మూడింట ఒక వంతు మిడిల్ ఈస్ట్ గల్ఫ్ నుంచి వచ్చి హార్మూజ్ ద్వారా వెళ్తుంది. పశ్చిమాసియాలో పరిస్థితులు మెరుగైనా, సప్లయ్ చెయిన్‌లను పునరుద్ధరించడం, లాజిస్టిక్స్ సాధారణ స్థాయికి తీసుకురావడానికి సమయం పడుతుంది. దీని వల్ల అంతర్జాతీయంగా ఎల్‌పీజీ ధరలు సమీప భవిష్యత్తులో గరిష్టాల్లోనే ఉంటాయి” అని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ సంస్థ కెప్లర్ ఎనలిస్ట్ నిఖిల్ దూబే తెలిపారు.

ఇండియాకు యూఏఈ, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా నుంచి మార్చిలో కేవలం 6.72 లక్షల టన్నులు (మొత్తం దిగుమతుల్లో 55శాతం) మాత్రమే సరఫరా అయ్యింది. ఇది జనవరి నెలతో పోలిస్తే 36శాతం, ఫిబ్రవరి నెలతో పోలిస్తే 40శాతం తగ్గుదల. అమెరికా మార్చి నెలలో 4.20 లక్షల టన్నులు సరఫరా చేసి అతి పెద్ద సరఫరాదారుగా అవతరించింది. ఇరాన్ 43 వేల టన్నులు సరఫరా చేసింది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఏమీ లేవు. అర్జెంటీనా, మలేషియా నుంచి కూడా చిన్న మొత్తాల్లో దిగుమతులు జరిగాయి.

కాగా, భారత్ ఎల్‌పీజీ వినియోగంలో సుమారు 60శాతం దిగుమతులపై ఆధారపడి ఉండటం వల్ల దిగుమతుల్లో ఏర్పడిన లోటు వలన గ్యాస్ కొరత ఏర్పడింది. మార్చి మధ్యలో దేశీయ ఉత్పత్తి 40శాతం పెరిగినా ఈ లోటు పూర్తిగా భర్తీ కాలేదు. ఆయిల్ రిఫైనరీలు ఎల్‌పీజీ ఉత్పత్తి పెంచాలని కిందటి నెలలో ఆయిల్ మంత్రిత్వ శాఖ ఆదేశించింది. కానీ, ఇప్పుడు ఫార్మాస్యూటికల్స్, ఫుడ్, కెమికల్స్, పెట్రోకెమికల్స్ రంగాల నుంచి డిమాండ్ పెరగడంతో ఈ నిర్ణయాన్ని కొంత వరకు వెనక్కి తీసుకునే చాన్స్ ఉంది.

**బ్రెంట్ క్రూడాయిల్ ధర 109 డాలర్లు**

ఇరాన్‌పై దాడులు రానున్న రెండు మూడు వారాల్లో మరింత తీవ్రంగా ఉంటాయని అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ వార్నింగ్ ఇవ్వడంతో బ్రెంట్ క్రూడ్ ధర శుక్రవారం 8 శాతం పెరిగి బ్యారెల్‌కు 109.24 డాలర్లకు చేరింది. అమెరికా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియెట్ (డబ్ల్యూటీఐ) ధర 111.54 డాలర్లకు ఎగిసింది. డబ్ల్యూటీఐ ధర గత వారం రోజుల్లో 11 శాతం పెరిగింది. గతంలో డబ్ల్యూటీఐ కంటే బ్రెంట్ ధర 5--10 డాలర్లు ఎక్కువ ఉండేది.

**మార్చిలో గ్యాస్ సప్లయ్ చేసిన దేశాలు (లక్షల టన్నుల్లో)**

| దేశం | ఎల్‌పీజీ |
|---|---|
| అమెరికా | 4.20 |
| యూఏఈ | 2.26 |
| ఖతార్ | 1.30 |
| సౌదీ అరేబియా | 0.90 |
| ఇరాన్ | 0.43 |
| ఇతరులు | 0.84 |

## రూ.93 వేల కోట్లు తగ్గిన ఫారెక్స్ నిల్వలు..
# యుద్ధం కారణంగా 688 బిలియన్ డాలర్లకు తగ్గుదల



న్యూఢిల్లీ: ఈ ఏడాది ఫిబ్రవరి చివరిలో రికార్డ్ లెవెల్ (728.494 బిలియన్ డాలర్ల)కు చేరిన భారత ఫారెక్స్ నిల్వలు, ఇరాన్ యుద్ధం ప్రభావంతో వరుసగా తగ్గుతూ, మార్చి 27తో ముగిసిన వారంలో 688.05 బిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఫారిన్ కరెన్సీ అసెట్స్ (ఎఫ్‌సీఏ), బంగారం విలువ తగ్గగా, స్పెషల్ డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డీఆర్), ఇంటర్నేషనల్ మానిటరి ఫండ్ (ఐఎంఎఫ్) వద్ద నిల్వలు స్వల్పంగా పెరిగాయి. కిందటి నెల 27తో ముగిసిన వారంలో ఫారెక్స్ నిల్వలు 10.28 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.93 వేల కోట్లు) తగ్గి 688.05 బిలియన్ డాలర్లకు చేరాయి. అంతకు ముందు వారంలో నిల్వలు 11.413 బిలియన్ డాలర్లు తగ్గి 698.346 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఎఫ్‌సీఏ నిల్వలు 6.622 బిలియన్ డాలర్లు తగ్గి 551.072 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇవి యూరో, పౌండ్, యెన్ వంటి కరెన్సీల విలువల్లో మార్పులను కూడా ప్రతిబింబిస్తాయి. గోల్డ్ నిల్వలు 3.666 బిలియన్ డాలర్లు తగ్గి 113.521 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఎస్‌డీఆర్‌లు 17 మిలియన్ డాలర్లు పెరిగి 18.649 బిలియన్ డాలర్లకి, ఐఎంఎఫ్ వద్ద రిజర్వ్ పొజిషన్17 మిలియన్ డాలర్లు పెరిగి 4.816 బిలియన్ డాలర్లకు చేరాయి.

## భారత మార్కెట్లోకి రియల్‌మీ 16




యువత కోసం రియల్‌మీ సంస్థ సరికొత్త రియల్‌మీ 16 5జీ స్మార్ట్‌ఫోన్‌ను భారత మార్కెట్లో విడుదల చేసింది. ఇందులో ఏఐ ఆధారిత 50 మెగా పిక్సెల్ పోర్ట్రెయిట్ కెమెరా, 7,000 ఎంఏహెచ్ బ్యాటరీ, 60 వాట్ల ఫాస్ట్ ఛార్జింగ్, ఐపీ 69 రేటింగ్, 6.57 ఇంచుల స్క్రీన్?ఉంటాయి. ధర రూ.29 వేల నుంచి మొదలవుతుంది.

## కెప్టెన్ బాబా దారుణాలు..
## మహారాష్ట్రలో రాజకీయ ప్రకంపనలు



మహారాష్ట్రలో జ్యోతిష్యం పేరుతో మహిళలను వంచించిన దొంగబాబా లీలలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. సుమారు 150 మంది మహిళలను వంచించాడని కెప్టెన్ బాబాగా పేరు తెచ్చుకున్న అశోక్ రావత్ పై ఫిర్యాదులు వస్తున్నాయి. ఈ వ్యవహారం ఒక్క మహారాష్ట్రలోనే కాకుండా సోషల్ మీడియాను ఊపేస్తోంది. నేవీలో కెప్టెన్ గా పనిచేశానని చెప్పుకుని, జ్యోతిష్యం పేరుతో భక్తులను మోసం చేసిన అశోక్ రావత్ లీలలు ఆశ్చర్యపరుస్తున్నాయి. సంతానం కలగలేదని తన వద్దకు వచ్చే మహిళలకు ప్రసాదంలో మత్తుమందు కలిపి ఇచ్చేవాడని, ఆ తర్వాత వారిపై అత్యాచారం చేసేవాడని అశోక్ రావత్ ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. ఇప్పటికే ఆయనపై 8 కేసులు నమోదయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బాధితులు ఫోన్లలో ఫిర్యాదులు చేస్తున్నారని పోలీసులు చెబుతున్నారు. ఇప్పటికే ఒక కేసులో అశోక్ రావత్ ను అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరిస్తే 14 రోజుల రిమాండ్ విధించారు. ప్రస్తుతం జైలులో ఉన్న అతడిపై వరుస కేసులు నమోదు అవుతుండటంతో పోలీసులు ఒక్కో కేసు నమోదు చేస్తున్నారు. మహారాష్ట్రలో కెప్టెన్ స్వామిగా పేరు గడించిన అశోక్ రావత్ అక్రమాలు తీవ్ర ప్రకంపనలు రేపుతున్నాయి. ఆయనతో ఉన్న సంబంధాల కారణంగా రాష్ట్ర మహిళా కమిషన్ అధ్యక్షురాలు రూపాలీ చకాన్ కర్ తన పదవిని వదులుకున్నారు. మహారాష్ట్రకు చెందిన పలువురు మంత్రులు, సీనియర్ నేతలు, అధికారులు కూడా ఆయనతో సంబంధాలు ఉన్నాయని జరుగుతున్న ప్రచారం సంచలనం రేపుతోంది. భక్తులను వంచించి మోసం చేసిన అశోక్ కరాత్ భారీగా ఆస్తులు పోగేసినట్లు పోలీసులు చెబుతున్నారు. తన అక్రమ సొమ్మును దాచేందుకు రెండు సహకర పరపతి సంఘాలలో బినామీ పేర్లతో 130 అకౌంట్లు ఉన్నట్లు చెబుతున్నారు. కాగా, అశోక్ కారత్ తోపాటు ఆయన భార్య కల్పనపైన పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. తాజాగా అహల్యానగర్ జిల్లాలో నమోదైన కేసులో అశోక్ కారత్ పేరటి దాదాపు 1500 కోట్ల అక్రమ ఆస్తులు ఉన్నట్లు బయటపడంది. కొంత డబ్బు విదేశాల్లోనూ పెట్టుబడి పెట్టాడని పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు చెబుతున్నారు. అశోక్ కారత్ భార్య కల్పన ప్రస్తుతం పరారీలో ఉన్నారు. పోలీసులు ఆమె కోసం విస్తృతంగా గాలిస్తున్నారు. ఆమె పట్టుబడితే మరిన్ని ఆస్తుల సమాచారం బయటపడొచ్చని అంటున్నారు. నిందితుడు అశోక్ కారత్ పై ఫిర్యాదులు వెల్లువలా వచ్చిపడుతుండటంతో పోలీసులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించింది. నిందితుడి కార్యాలయం నుంచి పోలీసులు కీలక ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ సమయంలో రిమోట్ కంట్రోల్ తో నడిచే ఓ పాము కూడా పోలీసులు స్వాధీనం చేసకున్నారని అంటున్నారు. ఈ బొమ్మ పామును ఉపయోగించి అశోక్ కారాత్ భక్తులను మోసం చేసేవాడని చెబుతున్నారు. అదేవిధంగా జ్యోతిష్యం పేరుతో రకరకాల పూజలు చేయాలని అశోక్ కారాత్ భక్తులను వంచించాడని ఫిర్యాదులు చేస్తున్నారు. పనికిరాని చింత గింజలను మంత్రించిన రాళ్లు అంటూ కిలోకు లక్ష వసూలు చేసేవాడని, మంత్రించిన తేనె అని చెప్పి కిలో రూ.9 లక్షలకు అంటగట్టేవాడని భక్తులు చెబుతున్నారు. దాదాపు 150 మంది మహిళలపై అత్యాచారం చేసిన అశోక్ కారత్ పై అనుమానంతో ఆయన వద్ద సహాయకుడిగా పనిచేసిన వ్యక్తి రహస్యంగా కెమెరా అమర్చి నిందితుడి బండారం బయటపెట్టాడు. ఆ వీడియో రికార్డులే ఇప్పుడు నిందితుడి దారుణాలకు కీలక ఆధారాలుగా ఉపయోగపడుతున్నాయి. ఇదే సమయంలో మహారాష్ట్ర ప్రభుత్వ పునాదులను ఊపేస్తున్నాయి.

# పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచించాల్సింది పేరెంట్స్‌దే కదా?



కుటుంబం అనేది ఒక అద్దం లాంటిది. పిల్లలు తాము విన్న దానికంటే, కళ్లారా చూసిన దాన్నే ఎక్కువగా నమ్ముతారు. తల్లిదండ్రులు ఒకరినొకరు గౌరవించుకుంటే, పిల్లలు 'గౌరవం' అనే విలువను సహజంగానే నేర్చుకుంటారు. అల్బర్ట్ బందూరా తన 'సోషల్ లెర్నింగ్ థియరీ'లో నిరూపించినట్లుగా, పెద్దలను గమనించడం ద్వారానే పిల్లలు ప్రపంచాన్ని అర్థం చేసుకుంటారు. ప్రముఖ మనస్తత్వవేత్త ఎరిక్ ఎరిక్సన్ తన వికాస సిద్ధాంతంలో 'నమ్మకం' అనే పునాది శిశువు జన్మించిన మొదటి ఏడాదే పడుతుందని చెప్పారు. తల్లిదండ్రులు ఇచ్చే ఆదరణ, రక్షణే ఆ బిడ్డలో 'ఈ ప్రపంచం సురక్షితమైనది' అనే భావాన్ని కలిగిస్తాయి, ఒకవేళ ఆ దశలో నిర్లక్ష్యానికి గురైతే పెద్దయ్యాక ఆ వ్యక్తి ఎవరినీ నమ్మలేని స్థితికి చేరుకుంటాడు. మానవ పరిణామ క్రమంలో మనిషిని సామాజిక జీవిగా తీర్చిదిద్దే మొదటి పాఠశాల 'కుటుంబం'. ఒక వ్యక్తి సమాజంలో ఎలా ప్రవర్తిస్తాడు, ఒత్తిడిని ఎలా ఎదుర్కొంటాడు, ఇతరులతో బంధాలను ఎలా కొనసాగిస్తాడు అనే అంశాలన్నీ ఆ వ్యక్తి పెరిగిన కుటుంబ వాతావరణంపైనే ఆధారపడి ఉంటాయి. సైకాలజీ పరిభాషలో వ్యక్తిత్వం అనేది కేవలం జన్యువుల కలయిక మాత్రమే కాదు, అది అనుభవాల సమాహారం. ఇంట్లో తండ్రి కోపాన్ని ఎలా ప్రదర్శిస్తున్నాడు, తల్లి సమస్యలను ఎలా ఎదుర్కొంటోంది అనేవి బిడ్డ మెదడులో నిక్షిప్తమైపోతాయి. ఉదాహరణకు, బయట సౌమ్యంగా ఉంటూ ఇంట్లో భార్యపై అరిచే తండ్రిని చూసిన కుమారుడు, పెద్దయ్యాక తన భాగస్వామితో కూడా అదే 'అగ్రెసివ్' ప్రవర్తనను ప్రదర్శించే అవకాశం ఉంది. దీనినే 'ఇంటర్‌జెనరేషనల్ ట్రాన్స్‌మిషన్ ఆఫ్ బిహేవియర్' అంటారు. అంటే మన ప్రవర్తన మన తర్వాతి తరాలకు వారసత్వంగా అందుతుంది. వ్యక్తిత్వ వికాసంలో ఐక్యూ (తెలివితేటలు) కంటే ఈక్యూ (భావోద్వేగ పరిణతి) ముఖ్యం. "మగపిల్లలు ఏడవకూడదు" అని అణచివేయడం వల్ల, వారు పెద్దయ్యాక తమ భావాలను వ్యక్తపరచలేని 'ఎమోషనల్లీ స్టంటెడ్' వ్యక్తులుగా మారుతారు. కుటుంబం అనేది ఒక సురక్షిత ప్రదేశంగా ఉండాలి, అక్కడ తప్పులు చేసినా క్షమించబడతామనే ధైర్యం బిడ్డకు ఉండాలి. ఇంటి పునాది బలంగా ఉంటేనే, రేపు సమాజంలో ఎదురయ్యే ఒత్తిళ్లను ఆ వ్యక్తి తట్టుకోగలడు. నేటి కాలంలో కుటుంబ సభ్యులంతా ఒకే గదిలో ఉన్నా, ఎవరి మొబైల్స్‌లో వారు నిమగ్నమై ఉంటున్నారు. దీనిని 'ఫబ్బింగ్' అంటారు. ఇది పిల్లల్లో 'నిర్లక్ష్యానికి లోనవుతున్నాం' అనే భావనను కలిగిస్తుంది. నాణ్యమైన సమయం గడపకపోవడం వల్ల పిల్లలు తమ వ్యక్తిత్వానికి కావాల్సిన సామాజిక నైపుణ్యాలను, సహానుభూతిని కోల్పోతున్నారు. మనలోని లోపాలకు తల్లిదండ్రులను నిందించడం పరిష్కారం కాదు. కార్ల్ జంగ్ అన్నట్లు, "నేను నా గతాన్ని మార్చలేను కానీ, నా భవిష్యత్తును నేను నిర్మించుకోగలను." మన కుటుంబం నుంచి వచ్చిన నెగటివ్ పాటర్న్‌ను గుర్తించి, వాటిని మార్చుకుంటూ మన తర్వాతి తరానికి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే మన బాధ్యత.

## పనీర్ బిర్యానీ.. ఇలా చేస్తే ప్లేట్ ఖాళీ పక్కా

పనీర్ బిర్యానీ అనేది వెజ్ వంటల్లో అందరి ఫేవరేట్ డిష్. ఇది ప్రత్యేకమైన, టేస్టీ రెసిపీ. వెజ్ లవర్స్ దీనిని తినడం మొదలు పెడితే ఇక ఆపరేమో. కావాల్సిన పదార్థాలు: ఒక కప్పు బాస్మతి బియ్యం, పావు కిలో పనీర్ ముక్కలు, టమాటాలు, ఉల్లిపాయలు, 6 పచ్చిమిర్చి, ఒక టేబుల్ స్పూన్ అల్లం వెల్లుల్లి పేస్ట్, బిర్యానీ ఆకులు, లవంగాలు, యాలకులు, ఒక టీ స్పూన్ కారం, అర టీ స్పూన్ పసుపు, రుచికి తగినంత ఉప్పు, ఒక టేబుల్ స్పూన్ మసాలా పొడి, అర గ్లాస్ నూనె, ఒక టేబుల్ స్పూన్ నెయ్యి, కొత్తిమీర, పుదీనా ఆకులు, పెరుగు తీసుకోవాలి. ఆ తర్వాత కుక్కర్‌లో అర కప్పు నూనె వేసి, అది కాగిన తర్వాత దానిలో నాలుగు బిర్యానీ ఆకులు, మూడు లవంగాలు, నాలుగు యాలకులు, ఒక దాల్చిన చెక్క వేసి బాగా వేయించాలి. ఆ తర్వాత ఉల్లిపాయలు కూడా వేసి బంగారు కలర్ వచ్చే బాగా వేయించాలి. ఇప్పుడు ఒక టేబుల్ అల్లం వెల్లుల్లి పేస్ట్, నాలుగు పచ్చిమిర్చి వేసి బాగా వేయించాలి. ఆ తర్వాత నాలుగు టమాటా ముక్కలు వేసి అవి కూడా మెత్తగా అయ్యే వరకు బాగా ఉడికించాలి. ఇక ఇప్పుడు నానబెట్టిన బియ్యం దానిలో వేసి తగిన నీళ్లు పోసి కుక్కర్ మూత పెట్టేసి.. 5 విజిల్స్ వచ్చే వరకు బాగా ఉడికించాలి. బియ్యం, పనీర్ ముక్కలు బాగా ఉడికిన తరువాత గ్యాస్ ఆఫ్ చేసి 20 నిమిషాల పాటు ఉంచి కిందకు దించాలి.

# ఉల్లిపాయలు రోజుల తరబడి ఫ్రెష్‌గా ఉండాలా!




భారతీయ వంటకాల్లో ఉల్లిపాయ, బంగాళదుంప, వెల్లుల్లి లేనిదే ముద్ద దిగదు. అయితే వీటిని నిల్వ చేసేటప్పుడు మనం చేసే చిన్న చిన్న పొరపాట్ల వల్ల ఇవి త్వరగా పాడైపోతుంటాయి. మీరు ఉల్లిపాయను ఎక్కువ కాలం తాజాగా ఉంచాలనుకుంటే, దానిని చల్లని, పొడి వాతావరణంలో ఉంచండి. చల్లని గాలి వచ్చే ప్రదేశంలో ఉంచండి. బంగాళదుంపలు, ఉల్లిపాయలు, వెల్లుల్లి భారతీయ వంటగదికి జీవనాధారం. ఈ మూడు లేనిదే ఆహారం అసంపూర్ణం. అయితే ఈ మూడింటిని సరిగ్గా ఉంచుకోకపోతే ముఖ్యంగా వేసవిలో కుళ్లిపోతుంటాయి. ఉల్లిపాయలను ఎలా నిల్వ చేయాలో తెలుసుకుందాం. ఎల్లప్పుడూ పొడి ఉల్లిపాయను ఎంచుకోండి. ఉల్లిపాయలు ఎక్కడ ఉంచితే అక్కడ గాలి రావాలి. మీరు ఉల్లిపాయను కుళ్ళిపోకుండా కాపాడుకోవాలనుకుంటే దానిని చల్లని వాతావరణంలో ఉంచడం మంచిదంటున్నారు నిపుణులు. ఇలా చేయడం వల్ల ఉల్లిపాయలు కుళ్లిపోకుండా ఎక్కువ కాలం ఉంటుంది. బంగాళదుంపలు, ఉల్లిపాయలను వంటగదిలో వెంటిలేషన్ ప్రదేశంలో ఉంచండి. వేడి, సూర్యకాంతి నుండి రెండింటినీ దూరంగా ఉంచండి. అవసరమైతే తప్ప ఉల్లిపాయలను కడగవద్దు.

ఉల్లిపాయను పొడి గుడ్డతో తుడిచి, ఆపై నిల్వ చేయండి. ఉల్లిపాయలను ప్లాస్టిక్ బ్యాగ్‌లో ఉంచకుండా, వాటిని బుట్టలో నిల్వ చేయండి. అన్ని వైపుల నుండి గాలి వచ్చే అటువంటి కంటైనర్‌ను ఉపయోగించండి. ఇతర పండ్లు, కూరగాయల నుండి దూరంగా ఉంచండి. తడిగా ఉన్న ప్రదేశాల నుండి దూరంగా ఉంచండి. లేకపోతే అది వెంటనే కుళ్ళిపోతుంది. ఉల్లిపాయను మెష్ బుట్టలో ఉంచండి. తద్వారా అన్ని వైపుల నుండి గాలి వస్తుంది. ఇంకో విషయం ఏంటంటే బంగాళదుంపలు, ఉల్లిపాయలను కలిపి ఉంచవద్దు. చాలామంది చేసే అతిపెద్ద పొరపాటు ఇది. ఉల్లిపాయలు విడుదల చేసే ఇథిలీన్ వాయువు వల్ల పక్కనే ఉన్న బంగాళదుంపలు త్వరగా మొలకలు వచ్చి కుళ్లిపోయే అవకాశం ఉంటుంది. కాబట్టి వీటిని వేర్వేరు బుట్టల్లో ఉంచడం మంచిది.

# పని చేయకపోయినా రోజంతా నీరసంగా అనిపిస్తుందా?



ఏ పని చేయకపోయినా ఒక్కోసారి శరీరం బరువుగా అనిపించడం, ఏ పని చేయాలనిపించకపోవడం, చిన్న చిన్న పనులు కూడా కష్టంగా తోచడం జరుగుతుంది. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు సాధారణంగా థైరాయిడ్ పరీక్షలు, షుగర్ పరీక్షలు, బి12, విటమిన్ డి వంటి రక్త పరీక్షలు చేయించుకుంటూ ఉంటారు. కొంత మందికి రోజంతా ఏ పని చేయకపోయినా అలసటగా అనిపిస్తుంది. శరీరం బరువుగా అనిపించడం, ఏ పని చేయాలనిపించకపోవడం, చిన్న చిన్న పనులు కూడా కష్టంగా తోచడం జరుగుతుంది. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు సాధారణంగా థైరాయిడ్ పరీక్షలు, షుగర్ పరీక్షలు, బి12, విటమిన్ డి వంటి రక్త పరీక్షలు చేయించుకుంటూ ఉంటారు. కానీ రిపోర్టులు సాధారణంగానే వస్తాయి. అయినప్పటికీ అలసట తగ్గదు. నిజానికి ఇది ఆందోళన కలిగించే విషయం. ఇలా తరచూ వేదించే నీరసాన్ని చాలా మంది పెద్దగా పట్టించుకోరు. బలహీనతగా భావించి కొట్టిపారేస్తుంటారు. కానీ దీని వెనుక కొన్ని ఆరోగ్య సమస్యలు దాగి ఉండవచ్చు. ఈ సమస్యలు క్రమంగా శరీర శక్తిని, మానసిక స్థితిని ప్రభావితం చేస్తాయి. సకాలంలో శ్రద్ధ పెట్టకపోతే ఇవి దీర్ఘకాలిక సమస్యలకు కారణం అవుతాయి. అందువల్ల ఈ లక్షణాలను సకాలంలో అర్థం చేసుకోవడం, దాని వెనుక ఉన్న ఖచ్చితమైన కారణాన్ని కనుగొనడం చాలా ముఖ్యం. చాలా కాలంగా అలసటగా ఉంటే ఎంత విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా మెరుగుపడదు. బలహీనత, నిద్ర తర్వాత కూడా పునరుత్తేజం లేకపోవడం, ఏకాగ్రత లోపం వంటి లక్షణాలు కూడా కనిపిస్తాయి. ఈ లక్షణాలు స్లీప్ అప్నియాకు కారణం కావచ్చు. నిద్రలో శ్వాస పదేపదే ఆగిపోతుంది. దీనివల్ల నిద్ర పూర్తిగా పట్టదు. దీని వలన రాత్రంతా బాగా నిద్రపోయిన తర్వాత కూడా పగటిపూట నిద్రమత్తు వదలదు. తలనొప్పులు, అలసట వంటి సమస్యలు తలెత్తుతాయి. థైరాయిడ్ లేదా ఇతర హార్మోన్ల రుగ్మతల వంటి శరీరంలోని హార్మోన్ల అసమతుల్యతలు శరీర శక్తిని ప్రభావితం చేస్తాయి. ఇది అలసట, మానసిక స్థితిలో మార్పులు, బరువులో మార్పుల వంటి సమస్యలకు దారితీయవచ్చు. డిప్రెషన్, ఆందోళన వంటి మానసిక సమస్యలు కూడా శరీరాన్ని అలసిపోయేలా చేస్తాయి. ఇలాంటి పరిస్థితిలో వ్యక్తి మానసికంగా బలహీనంగా ఉంటారు. ఇది శరీరంలో శక్తి లేకపోవడానికి, నిరంతర అలసటకు దారితీస్తుంది.

పగటిపూట అలసటను గుర్తించడానికి మీ శరీరం ఇచ్చే సంకేతాలపై శ్రద్ధ పెట్టడం ముఖ్యం. ప్రతిరోజూ తగినంత నిద్రపోయిన తర్వాత కూడా మీకు అలసటగా అనిపిస్తే అది సాధారణం కాదని గ్రహించాలి. ఏకాగ్రత లోపం, తరచుగా తలనొప్పి, చిరాకు, పనిపై ఆసక్తి కోల్పోవడం వంటివి లక్షణాలు కనిపిస్తాయి. శరీరం బరువుగా అనిపించి, ఏ పని చేయకపోవడం, శక్తి కోల్పోయినట్లు అనిపించడం కూడా ఒక లక్షణమే. అంతేకాకుండా నిద్రలో గురక పెట్టడం, ఆయాసం, ఉదయం నిద్రలేచిన తర్వాత కూడా ఉత్సాహంగా అనిపించకపోవడం వంటివి నిద్ర సంబంధిత సమస్యలను సూచిస్తాయి. ఈ పరిస్థితి ఎక్కువ కాలం కొనసాగితే, వైద్యుడిని సంప్రదించడం అవసరం. అలసటను నివారించడానికి అత్యంత ముఖ్యమైన విషయం సరైన దినచర్యను పాటించడం. ప్రతిరోజూ 7 నుండి 8 గంటల పాటు చక్కగా నిద్రపోవాలి. పడుకునే సమయాన్ని నిర్ణయించుకోవాలి. శరీరానికి అవసరమైన పోషకాలు అందేలా పండ్లు, కూరగాయలు, ప్రోటీన్‌తో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవాలి. క్రమం తప్పని వ్యాయామం శరీర శక్తిని పెంచి, అలసటను తగ్గిస్తుంది. అలాగే మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా, ధ్యానం, మీకు ఇష్టమైన కార్యకలాపాలను అలవాటు చేసుకోవాలి. రాత్రి పడుకునే ముందు స్క్రీన్ సమయాన్ని తగ్గించుకోవాలి. మొబైల్ వాడకం తగ్గించాలి. అయినా ఈ సమస్య కొనసాగితే వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించి సరైన చికిత్స తీసుకోవాలి.

# వేసవిలో ఏ డ్రింక్ మిస్ అవ్వకూడదు



వేసవి తాపాన్ని తగ్గించేందుకు శ్రావణిస్ కిచెన్ రుచికరమైన, ఆరోగ్యకరమైన డ్రింక్ అందిస్తుంది. సగ్గుబియ్యం, పాలు, ఫూల్ మఖానా, డ్రై ఫ్రూట్స్, తాజా పండ్లతో సులభంగా తయారుచేసే ఈ పానీయం వేసవిలో శరీరానికి చలువనిస్తుంది. దీని తయారీ విధానం చాలా సులభం, ఆరోగ్యాన్ని కూడా అందిస్తుంది. వేసవి కాలంలో శరీరాన్ని చల్లగా ఉంచడానికి, తక్షణ శక్తిని అందించడానికి శ్రావణిస్ కిచెన్ రుచికరమైన, ఆరోగ్యకరమైన పానీయాన్ని అందిస్తుంది. ఈ "సమ్మర్ స్పెషల్ బెస్ట్ హెల్తీ డ్రింక్" చాలా సులభంగా తయారుచేసుకోవచ్చు. దీని రుచి అద్భుతంగా ఉంటుంది. ఆరోగ్యం దృష్టిలో చూసినా ఇది చాలా మంచి పానీయం. ఈ పానీయాన్ని తయారుచేయడానికి, ముందుగా స్టవ్‌పై కడాయిని పెట్టి అందులో 1/2 లీటరు పాలను తీసుకోవాలి. పాలు పొంగే వరకు వేడి చేయాలి. పాలు వేడయ్యేలోపు, ఒక గంట ముందు నానబెట్టిన సగ్గుబియ్యాన్ని సిద్ధంగా ఉంచుకోవాలి. సగ్గుబియ్యం నానబెట్టకపోతే, వాటిని ముందుగా నీటిలో బాగా ఉడికించి మిగిలిన ప్రక్రియను కొనసాగించవచ్చు. పాలు పొంగిన తర్వాత, నానబెట్టిన సగ్గుబియ్యాన్ని పాలలో వేసి రెండు మూడు నిమిషాలు ఉడికించాలి. సగ్గుబియ్యం నాని ఉండటం వలన త్వరగా ఉడికిపోతాయి. మధ్యమధ్యలో కలుపుతూ ఉండాలి. సగ్గుబియ్యం సాఫ్ట్‌గా మారిన తర్వాత, తదుపరి దశకు వెళ్లవచ్చు.మంచి రుచి కోసం.. ఈ డ్రింక్‌కు మంచి రుచిని అందించడానికి, మరోపక్కన చిన్న మిక్సీ గిన్నెలో 1/4 కప్పు ఫూల్ మఖానా, మంచి ఫ్లేవర్ కోసం మూడు నాలుగు యాలకులు, నాలుగైదు జీడిపప్పు పలుకులను తీసుకోవాలి. ఒకవేళ ఫూల్ మఖానా అందుబాటులో లేకపోతే, వాటికి బదులుగా అదనపు జీడిపప్పును ఉపయోగించవచ్చు. ఈ పదార్థాలను మెత్తని పొడిలా గ్రైండ్ చేసి పక్కన పెట్టుకోవాలి. సగ్గుబియ్యం చక్కగా ఉడికిన తర్వాత, అందులో రుచికి సరిపడా చక్కెరను (సుమారు 4 టేబుల్ స్పూన్లు) కలపాలి. స్వీట్ తక్కువగా ఇష్టపడేవారు 3 టేబుల్ స్పూన్లు తీసుకోవచ్చు. ఆ తర్వాత, ముందుగా గ్రైండ్ చేసి పెట్టుకున్న ఫూల్ మఖానా, యాలకులు, జీడిపప్పు పొడిని వేసి ముద్దలు కట్టకుండా బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని మధ్యమధ్యలో కలుపుతూ మూడు నాలుగు నిమిషాలు ఉడికించాలి. ఈ సమయంలో డ్రింక్ కాస్త చిక్కబడుతుంది. పదార్థాలన్నీ చక్కగా ఉడుకుతాయి. మూడు నాలుగు నిమిషాల తర్వాత స్టవ్ ఆఫ్ చేసి, మిశ్రమాన్ని పూర్తిగా చల్లారనివ్వాలి. చల్ల చల్లగా తాగాలనుకుంటే, పూర్తిగా చల్లారిన తర్వాత ఒక అరగంట నుండి గంటసేపు ఫ్రిజ్‌లో ఉంచాలి.

హెల్దీ డ్రింక్ కోసం.. పూర్తిగా చల్లారిన తర్వాత, పాల మిశ్రమం కాస్త చిక్కగా, క్రీమీగా మారుతుంది. పండ్లు ఇష్టపడనివారు ఈ మిశ్రమాన్ని అలాగే తాగినా రుచికరంగా ఉంటుంది. అయితే, మరింత రుచి, పోషకాల కోసం, డ్రింక్‌లో కొన్ని తాజా పండ్లు, డ్రై నట్స్ కలుపుకోవచ్చు. 1/4 కప్పు దానిమ్మపండు గింజలు, 1/2 కప్పు కర్బూజ పండు ముక్కలు, 1/4 కప్పు గ్రేప్స్ ముక్కలు తీసుకోవచ్చు. అరటిపండు, ఆపిల్, పుచ్చకాయ వంటి ఇతర పండ్లను కూడా చేర్చవచ్చు. వీటితో పాటు, ఒక టేబుల్ స్పూన్ సన్నగా కట్ చేసిన కాజు ముక్కలు, ఒక టేబుల్ స్పూన్ పాంప్కిన్ సీడ్స్, నల్ల ద్రాక్షలను కూడా కలుపుకోవాలి. ఈ పదార్థాలన్నింటినీ పాల మిశ్రమంలో వేసి బాగా కలిపితే, టేస్టీగా, కలర్‌ఫుల్‌గా, ఆరోగ్యకరమైన ఫ్రూట్ డ్రింక్ సిద్ధంగా ఉంటుంది. వేసవిలో తప్పకుండా ప్రయత్నించవలసిన ఈ పానీయం శరీరాన్ని చల్లబరచడమే కాకుండా, పోషకాలను కూడా అందిస్తుంది. శ్రావణిస్ కిచెన్ నుంచి ఈ రెసిపీని ప్రయత్నించి, వేసవి తాపాన్ని తగ్గించుకోండి.

# గోళ్లు కొరికే అలవాటు ఉందా..!



చాలా మందికి గోళ్లు కొరికే అలవాటు ఉండడం మనం చూస్తుంటాం. ఇది కేవలం ఒక అలవాటు మాత్రమే కాదు.. మీ మెదడులో దాగి ఉన్న ఒత్తిడికి, ఆందోళనకు ఇదొక సంకేతం. వైద్యులు దీన్ని అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్‌లో ఒక భాగంగా చెబుతున్నారు. కానీ ఈ అలవాటు వల్ల కలిగే ఇన్ఫెక్షన్లు గ్యాంగ్రీన్ లాంటి భయంకరమైన వ్యాధులకు దారితీస్తాయి. ఖాళీగా ఉన్నప్పుడో, ఒత్తిడిలో ఉన్నప్పుడో తెలియకుండానే వేళ్లను నోట్లో పెట్టుకుని గోళ్లు కొరుకుతున్నారా? అయితే మీరు ప్రమాదంలో ఉన్నట్లే.. మనకు ఇది కేవలం ఒక చెడు అలవాటులా అనిపించవచ్చు. కానీ వైద్య పరిభాషలో దీనిని డెర్మటోఫాజియా అని పిలుస్తారు. ఈ చిన్న అలవాటు చివరికి మీ వేలిని తొలగించే స్థాయికి తీసుకువెళ్తుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. గోళు లేదా వేళ్ల చుట్టూ ఉన్న చర్మాన్ని కొరకడం అనేది ఒక రకమైన అబ్సెసివ్ కంపల్సివ్ డిజార్డర్ అని వైద్యులు వర్గీకరిస్తున్నారు. తీవ్రమైన ఆందోళన లేదా ఒత్తిడికి గురైనప్పుడు మెదడును శాంతపరచుకోవడానికి చేసే ఈ ప్రయత్నం కాలక్రమేణా ఒక వ్యసనంగా మారుతుంది. దీనినే శరీరంపై దృష్టి సారించే పునరావృత ప్రవర్తన అని కూడా పిలుస్తారు.ఈ అలవాటు వల్ల కలిగే నష్టాలు ఊహకందని విధంగా ఉంటాయి. నెయిల్ బెడ్ నాశనం: నిరంతరం కొరకడం వల్ల గోరు పెరగడానికి సహాయపడే నెయిల్ బెడ్ దెబ్బతింటుంది. దీనివల్ల గోరు సరిగ్గా పెరగకుండా చర్మంలోకి లోతుగా కుంగిపోయి భరించలేని నొప్పిని కలిగిస్తుంది.పరోనిషియా ఇన్ఫెక్షన్: గోళ్ల మూలల్లో ఉండే బ్యాక్టీరియా లాలాజలం ద్వారా రక్తంలో కలిసిపోతుంది. దీనివల్ల గోళ్ల చుట్టూ చీము పేరుకుపోయే పరోనిషియా ఇన్ఫెక్షన్ వస్తుంది. గ్యాంగ్రీన్ ముప్పు: ఈ ఇన్ఫెక్షన్ ఎముకలోకి లోతుగా చేరితే, ఎముక కుళ్లిపోయే ప్రమాదం ఉంటుంది. దీనినే గ్యాంగ్రీన్ అంటారు. పరిస్థితి విషమిస్తే ఇన్ఫెక్షన్ శరీరమంతా పాకకుండా ఉండటానికి ప్రభావితమైన వేలిని శస్త్రచికిత్స ద్వారా తొలగించాల్సి వస్తుంది.మీరు లేదా మీ పిల్లలు ఈ సమస్యతో బాధపడుతుంటే ఈ క్రింది జాగ్రత్తలు తీసుకోండి.. గోళ్లను కత్తిరించుకోండి: గోళ్లను ఎప్పుడూ చాలా పొట్టిగా ఉంచుకోవడం వల్ల వాటిని కొరికే అవకాశం తగ్గుతుంది.చేదు రుచి గల పేస్ట్: గోళ్ల చివర్లకు సురక్షితమైన, చేదుగా ఉండే పేస్ట్‌లను పూయండి. నోట్లో పెట్టుకోగానే ఆ చేదు వల్ల అలవాటు తగ్గుతుంది. మానసిక ప్రశాంతత: ఒత్తిడిని తగ్గించుకోవడానికి ప్రతిరోజూ ప్రాణాయామం లేదా వ్యాయామం చేయండి. సమస్య అదుపు తప్పితే ఏమాత్రం ఆలస్యం చేయకుండా చర్మవ్యాధి నిపుణుడిని లేదా థెరపిస్ట్‌ను సంప్రదించడం ఉత్తమం.

## ఇంపాక్ట్‌గా వచ్చి ఇరగదీసిన రిజ్వీ.. ముంబైపై ఢిల్లీ క్యాపిటల్స్ ఘన విజయం..



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్ లో భాగంగా ఢిల్లీలోని అరుణ్ జైట్లీ మైదానంలో జరుగుతున్న పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచులో ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన సమీర్ రిజ్వీ (90 పరుగులు) మరోసారి అసలైన పైసా వసూల్ పర్ఫార్మెన్స్ అంటే ఏంటో చూయించాడు. టాస్ గెలిచిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్ మొదట ఫీల్డింగ్ తీసుకున్నాడు. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ జట్టు 6 వికెట్ల నష్టానికి 162 పరుగులు చేసింది. ముంబై బ్యాటర్లలో సూర్యకుమార్ యాదవ్ (51) హాఫ్ సెంచరీ చేయగా, రోహిత్ (35), నమన్ ధీర్ (28) అద్భుతమైన బ్యాటింగ్ తో కీలక పాత్ర పోషించారు. అనంతరం 163 పరుగుల లక్ష ఛేదనకు దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ఆదిలోనే బిగ్ షాక్ తగిలింది. స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ మరోసారి ఘోరంగా విఫలం కాగా.. ఆ తర్వాత బ్యాటింగ్ కి వచ్చిన నితీష్ రాణా (0) రనౌట్ అయ్యాడు. దీంతో కేవలం 7 పరుగులకే ఢిల్లీ కీలకమైన రెండు వికెట్లను నష్టపోయింది. ఓపెనర్ పతుమ్ నిస్సంకతో కలిసి ఇంపాక్ట్ ప్లేయర్ సమీర్ రిజ్వీ 66 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. అనంతరం మిచెల్ శాంట్నర్ బౌలింగ్ లో నిస్సంక (30 బంతుల్లో 6 ఫోర్లు ఒక సిక్సుతో 44 పరుగులు) కొట్టిన బంతి నేరుగా మయాంక్ మార్కండే చేతిలో పడటంతో పెవిలియన్ కి వెళ్లిపోయాడు. ఇక ఇంపాక్ట్ ప్లేయర్ గా వచ్చిన రిజ్వీ మరోసారి

తన ఇంపాక్ట్ చూపించాడు. తనదైన ట్రేడ్ మార్క్ షాట్స్ తో కష్టాల్లో ఉన్న జట్టుని సమీర్ ( 51 బంతుల్లో 7 ఫోర్లు 7 సిక్సులతో 90 పరుగులు) అర్ధ శతకంతో మ్యాచుని విజయ తీరాలకు చేర్చగా.. చివర్లో డేవిడ్ మిల్లర్ (21లి), ట్రిస్టన్ స్టబ్స్(3లి) మరో 18.1 ఓవర్లలోనే మ్యాచ్ ని కంప్లీట్ చేసేశారు. దీంతో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇక, ముంబై ఇండియన్స్ బౌలర్లలో మిచెల్ శాంటర్న్, దీపక్ చాహర్, కార్బిన్ బాష్ తలో వికెట్ పడగొట్టారు.

## టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న రాజస్థాన్.. కెప్టెన్‌నే మార్చేసిన గుజరాత్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026లో భాగంగా అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతున్న కీలక పోరులో రాజస్థాన్ రాయల్స్ టాస్ గెలిచింది. రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ తీసుకున్నాడు. ఈ మైదానంలో స్కోరును డిఫెండ్ చేయడం సులభమని భావించిన పరాగ్ ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. మరోవైపు గుజరాత్ టైటాన్స్ (GT) జట్టుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు రెగ్యులర్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కండరాల నొప్పితో (Muscle Spasm) ఈ మ్యాచ్‌కు దూరం అయ్యాడు. అతని స్థానంలో స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ జట్టు పగ్గాలను చేపట్టాడు. రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాట్లాడుతూ.. ముందుగా బ్యాటింగ్ చేయడం తమకు సరైన నిర్ణయం.. పిచ్ పరిస్థితులకు అనుగుణంగా ఆడాల్సిన అవసరం ఉందని తెలిపారు. సుమారు 210 పరుగుల భారీ స్కోరు సాధించి, దానిని డిఫెండ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. జట్టు అన్ని పరిస్థితుల్లో ఆడగలిగే విధంగా తయారవ్వాలని ఆకాంక్షించారు. ఇక తుది జట్టులో రెండు మార్పులు చేశాం.. బ్రిజేష్ స్థానంలో తుషార్ దేశ్‌పాండే చోటు దక్కించుకున్నాడు. అలాగే రవి బిష్ణోయ్ స్థానంలో శుభమ్ దూబే జట్టులోకి వచ్చాడని పేర్కొన్నాడు. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ రషీద్ ఖాన్ మాట్లాడుతూ.. తాము టాస్ గెలిచి ఉంటే ముందుగా బౌలింగ్ చేయాలని అనుకున్నాం.. శుభ్‌మన్ గిల్‌కు కండరాల సమస్యతో ఈ మ్యాచ్ ఆడటం లేదు.. త్వరలోనే తిరిగి జట్టులోకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం.. కొత్త ఆటగాడు కేకే తన తొలి మ్యాచ్ ఆడుతున్నాడు.. అతని ప్రదర్శనను చూడటానికి ఆసక్తిగా ఉన్నామని చెప్పారు. గత మ్యాచ్‌లోనూ జట్టు మంచి క్రికెట్ ఆడిందని, ఈ మ్యాచ్‌లో 100 శాతం సామర్థ్యంతో ఆడాల్సిన అవసరం ఉందని తెలిపాడు.

**తుది జట్లు:**

రాజస్థాన్ రాయల్స్: యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ, ధ్రువ్ జురెల్(వి), రియాన్ పరాగ్(సి), షిమ్రాన్ హెట్మెయర్, డోనోవన్ ఫెరీరా, రవీంద్ర జడేజా, జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ

గుజరాత్ టైటాన్స్: కుమార్ కుషాగ్రా, సాయి సుదర్శన్, జోస్ బట్లర్(వి), గ్లెన్ ఫిలిప్స్, వాషింగ్టన్ సుందర్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్(సి), కగిసో రబడ, అశోక్ శర్మ, మహమ్మద్ సిరాజ్, ప్రసిద్ధ కృష్ణ

## ధోనీ రికార్డ్ బ్రేక్ చేసిన హిట్ మ్యాన్.. ఆరెంజ్ క్యాప్‌ని కైవసం చేసుకున్న రోహిత్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 ప్రారంభం నుంచే రోహిత్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్ చేస్తున్నాడు. కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో కేవలం 38 బంతుల్లో 78 రన్స్ చేయగా.. ఈరోజు (2026, ఏప్రిల్ 4న) ఢిల్లీ క్యాపిటల్స్ తో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ 26 బంతుల్లో 35 పరుగులు చేసి మొత్తం 113 పరుగులతో అత్యధిక రన్స్ చేసిన బ్యాటర్ల జాబితాలో నెంబర్ స్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం పంజాబ్ కింగ్స్ ప్లేయర్ కూపర్ కునోలీ 108 పరుగులతో సెకండ్ ప్లేస్ లో కొనసాగుతున్నాడు. కాగా ఐపీఎల్ చరిత్రలో ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాళ్ల లిస్టులో రోహిత్ ఇప్పుడు కొత్త రికార్డు సృష్టించాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై హిట్ మ్యాన్ ఇప్పటి వరకు 51 సిక్సర్లు కొట్టాడు. దీంతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై 50 సిక్సులు కొట్టిన మహేంద్ర సింగ్ ధోనీ పేరు ఉన్న రికార్డుని రోహిత్ బ్రేక్ చేసినట్లు అయింది. అలాగే విరాట్ కోహ్లీ చెన్నై సూపర్ కింగ్స్ జట్టుపై 48 సిక్సర్లతో ఈ జాబితాలో ఇంకా వెనకబడి ఉన్నాడు.

**ఒకే ప్రత్యర్థిపై అత్యధిక సిక్సర్లు:**

క్రిస్ గేల్ (పంజాబ్‌పై): 61
క్రిస్ గేల్ (కేకేఆర్ పై): 54
రోహిత్ శర్మ (ఢిల్లీపై): 51
ధోనీ ( ఆర్సీబీపై): 50
విరాట్ కోహ్లీ (సీఎస్కేపైపై): 48

కేవలం రన్స్ చేయడమే కాకుండా, రోహిత్ శర్మ సుమారు 176కు పైగా స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేయడం ఫ్యాన్స్ ని అలరిస్తోంది. ముంబై ఇండియన్స్ ఇన్నింగ్స్ ప్రారంభంలోనే ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడి జట్టుకు భరోసా కల్పిస్తున్నాడు. ముఖ్యంగా పుల్ షాట్లు, లాంగ్ ఆన్ దిశగా కొట్టే సిక్సులతో వాంఖడే స్టేడియంలో హోరెత్తించాడు. ఈ సీజన్‌లో రోహిత్ ఇదే ఫామ్‌ను కొనసాగిస్తే మరిన్ని రికార్డులు బ్రేక్ కావడం ఖాయమని క్రీడా పండితులు పేర్కొంటున్నారు. మరోవైపు కింగ్ కోహ్లీ కూడా అద్భుతమైన ఫామ్‌లో కనిపిస్తున్నాడు, రోహిత్ నెలకొల్పిన ఈ సిక్సర్ల రికార్డును అందుకోవడం కోహ్లీకి ఇప్పుడు సవాల్‌గా మారింది. హిట్ మ్యాన్ బ్యాటింగ్‌లో దూకుడుతో ముంబై జట్టుకు అదనపు బలాన్ని అందిస్తోంది. ఐపీఎల్ 2026లో ఆరెంజ్ క్యాప్ రేసులో రోహిత్, కోహ్లీ మధ్య పోటీ రాబోయే రోజుల్లో మరింత ఇంట్రెస్టింగ్ గా మారనుంది.

## ఇప్పటివరకూ శ్రీరాముడి పాత్రలో నటించిన స్టార్ల జాబితా

భారతీయ సినిమా- బుల్లితెర రంగాల్లో శ్రీరాముడి పాత్రకు ఉన్న ప్రాముఖ్యత అపారం. వెండితెరపై లేదా బుల్లితెరపై రామాయణ గాథను ఆవిష్కరించిన ప్రతిసారీ ప్రేక్షకులు ఆ పాత్రలను దైవ సమానంగా ఆరాధించారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుండి బాలీవుడ్ వరకు... బ్లాక్ అండ్ వైట్ కాలం నుండి నేటి విజువల్ వండర్స్ కాలం వరకు చాలా మంది స్టార్లు రాముడి పాత్రలో మెప్పించారు. ముఖ్యంగా







టాలీవుడ్‌లో ఎన్.టి. రామారావు ఈ పాత్రకు ఒక సంపూర్ణ అర్థాన్ని ఆపాదించారని చెప్పొచ్చు. లవకుశ, సంపూర్ణ రామాయణం వంటి చిత్రాలలో శ్రీరాముడి పాత్రతో తారకరాముడు లక్షలాది మంది హృదయాల్లో నిలిచిపోయారు. టాలీవుడ్ స్టార్ హీరోలు పౌరాణిక పాత్రలపై ఎప్పుడూ మక్కువ చూపేవారు. సీనియర్ ఎన్టీఆర్ తర్వాత అక్కినేని నాగేశ్వరరావు -శ్రీ రామ జననం- (1944) లో, శోభన్ బాబు -సంపూర్ణ రామాయణం- (1971)(బాపు దర్శకుడు) లో రాముడిగా నటించి తమదైన ముద్ర వేశారు. నందమూరి వారసుల్లో బాలకృష్ణ -శ్రీ రామ రాజ్యం- (2011) చిత్రంతో తండ్రికి తగ్గ తనయుడిగా మెప్పించగా... జూనియర్ ఎన్టీఆర్ -బాల రామాయణం- (1997) లో బాల రాముడిగా నటించి జాతీయ అవార్డును సైతం గెలుచుకున్నారు. సుమన్, ప్రభాస్ వంటి వారు కూడా విభిన్నమైన శైలిలో ఈ పాత్రను పోషించి మెప్పించారు. బుల్లితెర విషయానికి వస్తే.. 1987లో రామానంద్ సాగర్ రూపొందించిన -రామాయణ్- ఒక చరిత్రను సృష్టించింది. ఇందులో రాముడిగా నటించిన అరుణ్ గోవిల్ పై ప్రజలు ఎంతటి భక్తిభావం ప్రదర్శించారంటే.. ఆయనను నిజమైన రాముడిగానే భావించి పూజించేవారు. ఆ తర్వాత గుర్మీత్ చౌదరి (2008 రామాయణ్), ఆశిష్ శర్మ (సియా కే రామ్) .. సోనీ టీవీలో టెలికాస్ట్ అయిన -శ్రీమద్ రామాయణ్-లో సుజయ్ రేవూ రాముడి పాత్రలో నేటి తరం ప్రేక్షకులను అలరించారు. ఈ సీరియళ్లు హిందీతో పాటు ఇతర ప్రాంతీయ భాషల్లోనూ డబ్ అయ్యి దేశవ్యాప్త గుర్తింపు తెచ్చుకున్నాయి. సినిమాల్లో కూడా బాలీవుడ్ హీరోలు ఈ పాత్రను పోషించేందుకు ఆసక్తి చూపారు. 1997లో వచ్చిన -లవ్ కుష్- చిత్రంలో అగ్ర నటుడు జితేంద్ర శ్రీరాముడిగా కనిపించి ఆకట్టుకున్నారు. జెన్ జెడ్ కాలంలో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ -ఆదిపురుష్- (2023) లో రాఘవ పాత్రలో ఆధునిక సాంకేతికతతో కూడిన రాముడిని పరిచయం చేశారు. హరనాథ్, కాంతారావు, శ్రీకాంత్ వంటి ఇతర తెలుగు నటులు కూడా పలు చిత్రాల్లో అతిథి లేదా ప్రధాన పాత్రల్లో రాముడిగా కనిపించి రామాయణ గాథను సజీవంగా ఉంచడంలో తమ వంతు కృషి చేశారు. ప్రస్తుతం భారతీయ సినిమా రంగం నితీష్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న -రామాయణ- చిత్రం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఇందులో బాలీవుడ్ స్టార్ రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ , మేకింగ్ వివరాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. గతంలో వచ్చిన అన్ని వెర్షన్ల కంటే ఇది అత్యంత భారీ వ్యూహం తో సాంకేతిక మాయాజాలంతో బరిలోకి దిగుతుండటంతో.. రణబీర్ ఈ పాత్రలో ఎలా కనిపిస్తారనే ఉత్కంఠ నెలకొంది. ఈ ఏడాది దీపావళికి పార్ట్ 1, వచ్చే ఏడాది దీపావళికి పార్ట్ 2 విడుదల కానున్నాయి.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965